నేరస్తుల రాజకీయ ముసుగును తొలగిస్తాం: సీఎం చంద్రబాబు





# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 6 సంపుటి : 13 - సంచిక 188 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 23- 11 - 2024 పేజీలు : 8




## రాహుల్ గాంధీ
# ఖర్గేకు 100కోట్ల పరువు నష్టం నోటీసులు



'మహ' ఎన్నికలకు ముందు డబ్బులు పంచినట్లు బీజేపీ నేతలపై ఆరోపణ

వీడియోను షేర్ చేసిన కాంగ్రెస్ పార్టీ

అసత్య ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత నోటీసులు

24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్

-మిగతా2లో

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు మహారాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే రూ.100 కోట్లకు పరువు నష్టం నోటీసులు పంపించారు. తన క్లయింట్‌పై వారు తప్పుడు ఆరోపణలు చేశారంటూ వినోద్ తరపు న్యాయవాది ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందిన 24 గంటల్లో కాంగ్రెస్ నేతలు తన క్లయింట్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## డ్వాక్రా సంఘాలకు
# జగన్ టోకరా!



వివరాలు 2లో

స్కిల్ ట్రైనింగ్, కొవిడ్ కేర్ సెంటర్ల బిల్లులు చెల్లించని వైసీపీ సర్కార్

పాడేరు ఐటీడీఏ పరిధిలో రూ.72.84 లక్షలు పెండింగ్

అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సమస్యను గుర్తించామన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

కూటమి ప్రభుత్వ ఆదుకోవాలని ఎస్‌హెచ్‌సీల వేడుకోలు

### ఐక్యరాజ్య సమితి ఉన్నతాధికారులతో
## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 . పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అమెరికా దేశ పర్యటన కొనసాగుతోంది.అగ్రరాజ్యం అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో ఈ నెల 18 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు 79 వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇప్పటికే ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు హెచ్.ఇ . ఫిలెమోన్ యాంగ్ తో పాటు నమీబియా శాశ్వత ప్రతినిధి నెవిల్లే మెల్విన్ గెర్జ్, ఐక్యరాజ్య సమితి డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమీనా మొహమ్మద్ లతో పాటు ప్రపంచ దేశాల ప్రతినిధులు, ఐక్యరాజ్య సమితి ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు.అలాగే యునైటెడ్ నేషన్ ఆఫ్ ఫైనాన్స్ చైర్మన్ అబ్దుల్లా బబార్ బాంగ్, ఉగ్రవాద నిరోధక యు ఎన్ అండర్ సెక్రటరీ జనరల్ వ్లదిమీర్ వొడోన్కోవ్, జర్మన్ రాయబారీ అంట్లజ్ లీండర్ స్ట్ లతో భారత ప్రతినిధిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం అయ్యారు.



## రెండు పత్రికలు, పది చానళ్లలో ప్రతి రోజూ జగన్ పై విషం చిమ్ముతున్నారు: పేర్ని నాని

అమెరికాలో అదానీ గ్రూప్ పై కేసు

తెరపైకి జగన్ పేరు

కూటమి నేతల విమర్శలు

కౌంటర్ ఇచ్చిన పేర్ని నాని




అమెరికాలో అదానీ గ్రూప్ పై కేసు నమోదు కాగా, వైసీపీ అధినేత జగన్ పేరు కూడా తెరపైకి వచ్చిందంటూ ఏపీలో తీవ్ర రాజకీయ దుమారం రేగింది. కూటమి నేతలు జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందించారు. రాష్ట్రంలో 2 పత్రికలు, 10 చానళ్లు ప్రతి రోజూ జగన్ పై విషం చిమ్ముతున్నాయని విమర్శించారు.

అమెరికాలో కేసులు అంటూ జగన్ పేరును తెరపైకి తీసుకురావడం ఇదేమీ కొత్త కాదని, గతంలో కూడా ఇలాగే ప్రచారం చేశారని మండిపడ్డారు. అప్పట్లో ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, జగన్ నే ముఖ్యమంత్రిగా గెలిపించారని పేర్ని నాని వివరించారు. ఇప్పుడు మరోసారి విషం వెళ్లగక్కుతున్నారని వ్యాఖ్యానించారు. జగన్ కు రూ.1,750 కోట్ల లంచాలు అని ఈనాడులో రాసిందని... ఇంటర్నేషనల్ గా జగన్ పేరు అంటూ టీడీపీ ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కులగణనలో వివరాలు నమోదు చేయించుకున్న కవిత

కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను నివేదిక సమర్పించనున్న తెలంగాణ జాగృతి

రౌండ్ టేబుల్ సమావేశాల్లోని అభిప్రాయాలను క్రోడీకరించి సమర్పించనున్న కవిత

రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న కవిత



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కులగణనలో తన వివరాలను నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కవిత ఇంటికి కులగణన అధికారులు వచ్చారు. కవిత అధికారులకు సహకరించి వివరాలను నమోదు చేయించుకున్నారు.

2లో

**కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదికఓ**కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి అధ్యక్షురాలు కవిత డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు నివేదికను అందించనున్నారు. శుక్రవారం కవిత నివాసంలో తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సోమవారం నుంచి తదుపరి విచారణ

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఘోష్ కమిషన్

సోమవారం నుంచి రోజుకు 14 మంది చొప్పున ఇంజినీర్ల విచారణ

ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులను ప్రశ్నించనున్న కమిషన్




## హైదరాబాదులో 'రియల్' టోకరా... రూ.150 కోట్లకు ముంచేశారు!

ఆర్జే వెంచర్స్ పై సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు


న్యాయం చేయాలంటూ పీఎస్ ముందు ఆందోళన

రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు కట్టామని ఆవేదన




### ఏపీ బ్రాండ్ దెబ్బతీశారు..
## జగన్ చిట్టా బయటపెట్టిన చంద్రబాబు

ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని చంద్రబాబు విమర్శలు చేశారు.



**అమరావతి పల్లె వెలుగు న్యూస్**

అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో హిట్ డిస్కషన్ జరిగింది. అసత్యాలను జగన్ పదేపదే చెప్పి ప్రజలను మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని విమర్శలు చేశారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు.బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు.

బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు.

-మిగతా2లో

## దేశంలో అందరి దృష్టి ఇటువైపే.

మహారాష్ట్ర, ఝార్కండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు

ఈ నెల 20తో ముగిసిన పోలింగ్

నవంబరు 23న ఓట్ల లెక్కింపు

విజయంపై ఎవరికి వారే ధీమాగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కూటముల నేతలు

2లో




ఈ నెల 20తో మహారాష్ట్ర, ఝార్కండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఝార?ండ్ కు రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా, మహారాష్ట్రలో ఒక్క విడతలోనే పోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో, రేపు (నవంబరు 23) ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. దాంతో, దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఈ రెండు రాష్ట్రాలపైనే ఉంది. ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఎవరికి వారే విజయం తమదే అని ధీమాగా ఉన్నాయి. కాగా, మహారాష్ట్ర, ఝార్కండ్ రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం సహకరించింది. కానీ ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రతిపాదనలు మూలకు చేరాయి. అప్‌గ్రేడేషన్ అయితే ఖరీదైన, క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేసే అవకాశం లభిస్తుంది. అధునాతన వైద్య పరికరాలు, విభాగాలు అందుబాటులోకి వస్తాయి. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కంటి ఆస్పత్రులు ఆర్ఐవోగా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోని సరోజనీదేవి కంటి ఆస్పత్రిని కేంద్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. రాష్ట్ర విభజన తరువాత విశాఖ ప్రాంతీయ కంటి ఆస్పత్రికి ఆ హోదా కోసం అధికారులకు ప్రతిపాదించారు.

# డ్వాక్రా సంఘాలకు జగన్ టోకరా!

వైసీపీ పాలనలో ఇబ్బంది పడని వర్గం ఏదీ లేదు. చివరకు కొవిడ్ సమయంలో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చిన, కొవిడ్ కేర్ సెంటర్‌లో బాధితులకు భోజనాలు పెట్టిన స్వయం సహాయక సంఘాలకు కూడా జగన్ సర్కార్ ఝలక్ ఇచ్చినవైనం తాజాగా అసెంబ్లీలో ప్రస్తావనతో వెలుగుచూసింది. స్థానిక ఐటీడీఏ పరిధిలోని ఐదు యూత్ ట్రైనింగ్ సెంటర్లలో నైపుణ్య శిక్షణ, కొవిడ్ బాధితులకు భోజనాలు పెట్టిన స్వయం సహాయక సంఘాలకు వైసీపీ ప్రభుత్వం 2022లోనే రూ.72.84 లక్షలు చెల్లించాల్సి ఉంది. వాటిని నేటికీ చెల్లించలేదు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

స్థానిక ఐటీడీఏ పరిధిలో పాడేరు, అరకులోయ, చింతపల్లి, పెదబయలు, వేపగుంటలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా గిరిజన నిరుద్యోగ యువతకు 2019, 2020, 2021 సంవత్సరాల్లో వివిధ స్వయం ఉపాధి విభాగాల్లో శిక్షణ ఇచ్చారు. అలాగే కొవిడ్ సమయంలోనూ ఆయా యూత్ ట్రైనింగ్ సెంటర్లలోనే కొవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. దీంతో నైపుణ్య శిక్షణ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలే కొవిడ్ బాధితులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించాయి. తొలి విడతగా కొంత మొత్తం మాత్రమే విడుదల చేసి, తర్వాత నుంచి వైసీపీ ప్రభుత్వం ముఖం చాటేసింది. దీంతో ఈ నిధుల కోసం గత రెండేళ్లుగా ఆయా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఈ సమస్యను అసెంబ్లీ ప్రస్తావించారు. ఎస్‌హెచ్‌జీలు అందించిన సేవలను గత వైసీపీ ప్రభుత్వం గుర్తించకుండా, వారికి చెల్లించాల్సిన బిల్లులను పెండింగ్‌లో పెట్టడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దానిపై రాష్ట్ర గిరిజన సంక్షేమం, ఐసీడీఎస్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సైతం స్పందించారు. ఎస్‌హెచ్‌జీలకు బిల్లుల పెండింగ్ అంశం తమ నోటీసులో ఉందని, దానిని ఎలా పరిష్కరించాలనే దానిపై పరిశీలిస్తున్నామన్నారు. తాజా ఘటనతో స్కిల్ ట్రైనింగ్, కొవిడ్‌లో సేవలు అందించిన స్వయం సంఘాలకు వైసీపీ ప్రభుత్వం చేసిన ఘనకార్యం చర్చనీయాంశమైంది.

**ఎస్‌హెచ్‌జీలకు పెండింగ్ బిల్లుల వివరాలు**

–కొవిడ్ భోజన, వసతి కల్పనవి రూ.12,77,199

–వివిధ స్వయం ఉపాధి శిక్షణలిచ్చినవి రూ.19,66,229

–గిరి యువతకు కానిస్టేబుల్ కోచింగ్‌లో భోజనాల ఖర్చులు రూ.19,93,158

– ఐదు యూత్ ట్రైనింగ్ సెంటర్ల సిబ్బంది పెండింగ్ జీతాలు రూ. 20,48,000

–ఐదు వైటీసీల్లోని మొత్తం పెండింగ్ బిల్లులు రూ.72,84,577

**అప్పులు పాలైపోయాం..**

పి.జయ, ఎస్‌హెచ్‌జీ ప్రతినిధి, పాడేరు

యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చినందుకు, కొవిడ్ సమయంలో బాధితులకు భోజనాలు పెట్టినందుకు ప్రస్తుతం అప్పుల పాలైపోయాం. స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన పాలకులు అందుకు భిన్నంగా అప్పుల పాల్జేయడం ఘోరం. ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొని, అప్పులు చేసి స్వయం ఉపాధి శిక్షణ, భోజనాలు పెట్టినందుకు ఇలా చేయడం అన్యాయం. కూటమి ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని కోరుతున్నాం.

**మా సేవలను గుర్తించకపోవడం దారుణం**

కొవిడ్ ఉధృతంగా ఉన్న సమయంలో, ఆ తర్వాత ప్రాణాలకు సైతం తెగించి తాము అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం ఘోరం. గిరిజన యువతకు స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్‌కు మేలు చేయడంతోపాటు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషిచేశాం. అలాగే కొవిడ్ బాధితులకు సంపూర్ణమైన పోషకాహారాన్ని అందించి, వారి ప్రాణ, ఆరోగ్య రక్షణకు కృషిచేశాం. అటువంటి మాకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో అన్యాయం జరగడం ఘోరం. ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని ఆశ పడుతున్నాం.

## రెండు పత్రికలు, పది చానళ్లలో ప్రతి రోజూ జగన్ పై విషం చిమ్ముతున్నారు: పేర్ని నాని

నాడు సింగపూర్ మంత్రి ఈశ్వరన్ జైలుపాలైనప్పుడు చంద్రబాబు పేరు అంతర్జాతీయంగా మార్మోగలేదా? అని పేర్ని నాని ప్రశ్నించారు. అదానీ... చంద్రబాబును కలిస్తే గొప్పగా రాసిన ఈనాడు... జగన్ ను అదానీ కలిస్తే మొత్తం దోచిపెడుతున్నారంటూ తప్పుడు వార్తలు రాయలేదా? అని నిలదీశారు.

సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటే అవినీతికి పాల్పడినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పాతికేళ్ల పాటు యూనిట్ విద్యుత్ రూ.2.49కే ఇచ్చేందుకు సెకీ అంగీకరించిందని... ఇందులో అవినీతి ఎక్కడుందన్నారు. జగన్ కంటే ఏడాది ముందు, జగన్ పలు రకాల ధరలతో విద్యుత్ కొనుగోలు చేశారని, ఆ రోజు ఇతర రాష్ట్రాలు తక్కువ ధరకు కొనుగోలు చేస్తే, చంద్రబాబు మాత్రం ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని పేర్ని నాని ఆరోపించారు.

## రాహుల్ గాంధీ, ఖర్గేకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు




మూడు ఆంగ్ల, మూడు ప్రాంతీయ భాషా పత్రికల్లో మొదటి పేజీలో బహిరంగ క్షమాపణ కోరుతూ ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల ముందు అధికార, విపక్షాల మధ్య హైడ్రామా నడిచింది. పాల్ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్లో బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నారని బహుజన్ వికాస్ అఘాడి పార్టీ ఆరోపించింది. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని వినోద్ తావ్డే, ఇతర బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నట్లు ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది.

ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీజేపీ డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఈ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలకు వినోద్ తావ్డే పరువు నష్టం నోటీసులు ఇచ్చారు.

# ఏపీ బ్రాండ్ దెబ్బతీశారు.. జగన్ చిట్టా బయటపెట్టిన చంద్రబాబు

వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు.బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు.

బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచంలో ఏ కుంభకోణం జరిగినా మాజీ సీఎం జగన్ పేరు వస్తుందని చెప్పారు. అమెరికాలో జగన్‌పై చార్జిషీట్ వేశారని..అందులో జగన్ పేరు ఉందన్నారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులో కూడా అదానికి వాటా ఇచ్చారని చెప్పారు. మాజీ సీఎం జగన్‌కు రూ.1750 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. అమెరికా నుంచి చాలా మంది ఫోన్ చేసి జగన్ గురించి తనను అడుగుతున్నారని చెప్పారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని జసీఎం చంద్రబాబును కోరారు.

ఇది ప్రజా సొమ్ము కావడంతో దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏమి చేయకపోయినా ఆయనను దీనిపై 53 రోజులు జైలో పెట్టారని చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై అందరం బాధపడ్డామన్నారు. జాతీయ, ప్రాంతీయ మీడియా దీనిపై ఘోషిస్తుందని చెప్పారు.జగన్ ఎవడబ్బ సొమ్ముని రుషికొండపై ప్యాలెస్ నిర్మించారని ప్రశ్నించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.దీనిపై నిజానిజాలు తేల్చాల్సి అవసరం ఉందన్నారు. రాష్ట్ర పేరు ప్రతిష్టలు దెబ్బ తింటున్న మనం చేతులు ముడుచుకొంటే ఎలా అని ప్రశ్నించారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా మనం చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

దేశం అంతా, రాష్ట్రం అంతా, ప్రపంచం అంతా జగన్మోహన రెడ్డి పేరు తెలిసిపోయిందని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. ఇప్పటి వరకూ స్కామ్ జరిగితే రాష్ట్రానికే పరిమితం అనుకుంటే ఇప్పుడు ఆయన స్కామ్‌ల విషయంలో ఆయన స్కామ్ లీడర్ అయ్యారని విమర్శించారు. ఎక్కడ గంజాయి దొరికినా ఆ రూట్స్ అన్ని ఏపీలోవే అని చెప్పారు. ఏదో పెద్ద స్కామ్ కింద అభియోగాలు ఉండి అమెరికాలో ఓ ఆర్గనైజేషన్ ఎక్స్‌పోజ్ చేసిందన్నారు. అసలు జగన్ పేరు దానిలో ఉందా లేదా తెలుసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రుషికొండలో రూ.450 కోట్లు అన్నారని.. దీనిలో రూ. 150 కోట్లు స్కామ్ ఉందని ఆరోపించారు. గంగవరం పోర్టులో ఏపీ ప్రభుత్వానికి 10.4 శాతం షేర్ ఉందని తెలిపారు.

దాన్ని కూడా కేవలం రూ.651 కోట్లకు ఇచ్చేస్తే తన మనస్సు ఎంతో బాధపడిందన్నారు. అయితే ఆ షేర్ వ్యాల్యూ రూ.2000 కోట్లు ఉంటుందని ఐఏఎస్ శర్మ లేఖలు రాశారని గుర్తుచేశారు. ఆ కంపెనీ పేరు పెద్దపేరు చెబితే సమస్యలు వస్తాయన్నారు. ఏమీ లేకుండా చంద్రబాబు నాయుడును 53రోజులు అరెస్టు చేస్తే మనస్సు క్షోభించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు వద్దకు రాకుండా మౌనంగా బాధపడిన వ్యక్తుల్లో తాము ఉన్నామని తెలిపారు. జగన్‌పై ఇంకా ఎన్నో విషయాల్లో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను కోరుతున్నానని అన్నారు. సపరేట్‌గా జగన్ అవినీతిని వెలికితీయడానికి మంత్రిపదవి ఇవ్వాలని చెప్పారు.అందరూ అడుగుతున్నారు జగన్ నీ ఫ్రెండ్ కదా అని... ఆయన నాకు ఫ్రెండ్ ఎలా అవుతారని ప్రశ్నించారు. ఆయనే బిల్లులు ఇవ్వకుండా తనను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజల డబ్బును జగన్ దోచేశారని మండిపడ్డారు. రాష్ట్రప్రభుత్వం ఈవ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అమెరికాలో ఇంత జరిగితే కనీసం మాట కూడా మాట్లడకపోతే తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందని అన్నారు.

**అంతర్జాతీయంగా జగన్ ఖ్యాతి: వసంత కృష్ణప్రసాద్**

అదానీ కుంభకోణంపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సంచలన కామెంట్స్ చేశారు. ఒక్క ఛాన్స్ అంటే అందరం దగ్గరకు వెళ్లారని విమర్శించారు. జగన్ ఖ్యాతి అంతర్జాతీయంగా వెళ్లినందుకు వైసీపీ నేతలకు ముందుగా అభినందనలు తెలిపాలని ఎద్దేవా చేశారు.

## కులగణనలో వివరాలు నమోదు చేయించుకున్న కవిత

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి అధ్యక్షురాలు కవిత డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు నివేదికను అందించనున్నారు. శుక్రవారం కవిత నివాసంలో తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించింది. ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది. జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. ఈ నివేదికను కమిషన్‌కు అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది.

**బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచాలి**

ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేను నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా చేసి రిజర్వేషన్లు పెంచి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

## దేశంలో అందరి దృష్టి ఇటువైపే.

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా... బీజేపీ–శివసేన (షిండే)–ఎన్సీపీ (అజిత్ పవార్) మహాయుతి కూటమి ఓవైపు... కాంగ్రెస్–శివసేన (ఉద్ధవ్ థాకరే)–ఎన్సీపీ (ఎస్ సీపీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమి మరోవైపు ఎన్నికల్లో హోరాహోరీ తలపడ్డాయి. రేపు ఈ పార్టీల అదృష్టం ఎలా ఉండనుందో వెల్లడి కానుంది.

ఇక, ఝార?ండ్ లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 81 స్థానాలు ఉండగా... ఈ నెల 13న జరిగిన తొలి విడతలో 43 స్థానాలకు, ఈ నెల 20న జరిగిన రెండో విడతలో 38 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా నువ్వా నేనా అన్నట్టుగా అధికార జేఎంఎం–కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమికి... బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి పోరు జరిగింది. దాంతో కౌంటింగ్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఎగ్జిట్ పోల్స్ లో అత్యధికం ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిదే విజయం అని వెల్లడైంది. మరి వాస్తవ ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలి.

ఇక, కొన్ని రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కూడా రేపే జరగనుంది.

# భవిష్యత్ తరాలకు ఆటంకం కలిగించే ప్లాస్టిక్ ను నియంత్రిద్దాం

## పెండేకంటి వెంకటసుబ్బయ్య విగ్రహానికి పూలమాల వేసిన బీసీ ఇందిరారెడ్డి,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు శీనయ్య...




బావి భవిష్యత్ తరాలకు ఆటంకం కలిగించే ప్లాస్టిక్ ను పూర్తిగా నియంత్రిద్దామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని వాసవి పాలిటెక్నిక్ కళాశాల, పెండేకంటి ఐటిఐ కళాశాల సంయుక్త సమావేశాన్ని విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బీసీ ఇందిర హాజరు కావడం జరిగింది. ముందుగా బీసీ ఇందిర కళాశాల చేరుకోగానే ప్రపంచార్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్యవిభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపాల్ రాంబాబు, సిబ్బంది ప్రసాద్ తదితరులు కలిసి స్వాగతం పలికారు. అనంతరం పెండేకంటి వెంకటసుబ్బయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడారు.ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిగ్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వాడడకం వల్లన ఆరోగ్యానికి కలిగే అనర్థాల గురించి వివరించారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా జూట్, క్లాత్, పేపర్ బ్యాగులు వాడాలని అన్నారు.అలాగే టంగుటూరి శీనయ్య కు ఈ కార్యక్రమం గురించి చెప్పగానే తక్షణమే స్పందించి నాకు మద్దతూ నిలిచినా శీనయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే శీనయ్య స్వామి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గం లో వసుధ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందించారు.


## అల్లర్లకు గొడవలకు దూరంగా ఉండాలి

**కొత్తపల్లి: నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** గ్రామంలో ఉన్న ప్రజలు అల్లర్లకు గొడవలకు దూరంగా ఉండాలని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు శుక్రవారం కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామంలలో ఎస్ ఐ కేశవ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు నేరస్తులు దొంగల పట్ల జాగ్రత్త వహించాలన్నారు అదేవిధంగా ఆస్తి తగాదాలు , భూ తగాధాలు.గానీ ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ వచ్చి పరిష్కరించుకోవాలన్నారు అలాగే మహిళల పట్ల చిన్న పిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను నియంత్రించడానికి ప్రధాన కోడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు సైబర్ మోసాలపై, ఓటిపి, ఫ్రాడ్స్ పై జాగ్రత్తగా ఉండాలన్నారు వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వహించాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండడానికి హెల్మెట్ ధరించాలన్నారు చిన్నపిల్లలకు వయసు లేని వారికి వాహనాలను ఇవ్వకూడదన్నారు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు



## చాగలమర్రిలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన టిడిపి నాయకులు సల్లా నాగరాజు

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్** చాగలమర్రి మండల కేంద్రంలో జనని బ్యాంక్ ఆధ్వర్యంలో, శాంతిరామ్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రారంభించి ఉచిత మెగా వైద్య శిభిరం ను ప్రారంభించి, మందులు పంపిణీ చేస్తున్న టిడిపి నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు. టీడీపీ నాయకులు.ప్రారంభం అనంతరం సల్లా నాగరాజు మాట్లాతూ.. చాగలమర్రిలో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం సంతోషించుదగ్గ విషయమని నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ ఉచిత వైద్య శిబిరంలో స్త్రీవ్యాధి నిపుణులు, దంత, ఎముకల వివిధ వ్యాధులకు సంబంధించి 16 మంది డాక్టర్లచే ఉచిత మందులు ఈసీజీ స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే జననీ బ్యాంకు సభ్యులైన 874 మంది కుటుంబ సభ్యులకు శాంతిరాం హాస్పిటల్ నుండి వైద్య సేవలు తక్కువ రాయితీతో అ అందిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జననీ బ్యాంకు సీఈవో రమణను సల్లా నాగరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు, భాస్కర్ రెడ్డి, రమణయ్య, బషిర్, చోటు, సుబ్బరావు, రమేష్, ఓబులేసు, సమ్మద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## అప్‌గ్రేడేషన్‌పై ఆశలు

అప్పటి టీడీపీ ప్రభుత్వం సహకరించింది. కానీ ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రతిపాదనలు మూలకు చేరాయి. అప్‌గ్రేడేషన్ అయితే ఖరీదైన, క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేసే అవకాశం లభిస్తుంది. అధునాతన వైద్య పరికరాలు, విభాగాలు అందుబాటులోకి వస్తాయి. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కంటి ఆస్పత్రులు ఆర్ఐవోగా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోని సరోజనీదేవి కంటి ఆస్పత్రిని కేంద్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. రాష్ట్ర విభజన తరువాత విశాఖ ప్రాంతీయ కంటి ఆస్పత్రికి ఆ హోదా కోసం అధికారులకు ప్రతిపాదించారు. నాటి టీడీపీ ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లింది. ప్రజా ప్రతినిధులు తమ వంతు కృషిచేయడంతో గుర్తింపు లభిస్తుందని భావించారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం, అప్పటి ఉన్నతాధికారి రిటైర్ కావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. కొంతమంది అధికారులు యత్నించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కార్యరూపం దాల్చలేదు.

**అప్‌గ్రేడ్ చేస్తే...** అనేక రాష్ట్రాల్లోని కంటి ఆస్పత్రులను కేంద్ర ప్రభుత్వం ఆర్ఐవోగా అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇందుకోసం విశాఖ ప్రాంతీయ కంటి ఆస్పత్రితోపాటు కర్నూలులోని కంటి ఆస్పత్రి పోటీపడ్డాయి. ఇక్కడి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అప్పట్లో వేగంగా స్పందించడంతో ప్రక్రియ ముందుకుసాగింది. అప్‌గ్రేడ్ జరిగితే రెటీనా, కార్నియా, గ్లకోమా, స్క్వింట్ అండ్ ఆక్లోప్లాస్టియా (కంటి ప్లాస్టిక్ సర్జరీ) వంటి విభాగాలను ఏర్పాటుచేస్తారు. నిపుణులు, అధునాతత లేబొరేటరీ, అనస్థీషియా విభాగం, స్టాఫ్ నర్సులు, థియేటర్ అసిస్టెంట్లు, పారా మెడికల్ సిబ్బందిని కేటాయిస్తారు. నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఎన్‌పీసీబీ) రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకూ నిధులు ఇస్తుంది. ఆస్పత్రిలో ప్రస్తుతం ఉన్న పడకల సంఖ్య మూడు నుంచి నాలుగు రెట్లు పెరుగుతుంది. దీనివల్ల ఎక్కువమంది రోగులకు వైద్య సేవలందించేందుకు, శస్త్రచికిత్సలు చేసేందుకు వీలుంటుంది.



# మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు





**వార్డు పర్యటనల్లో నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**నగరమంతా పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు**

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ...నగరంలో వివిధ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను తయారుచేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపడఖాన, డబరా, వడ్డేగిరి, బి.క్యాంపు ప్రాంతాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీల ప్రజలు చేసిన ఫిర్యాదు ప్రదేశాలను కమిషనర్ పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్థానికుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకొని, తక్షణమే సంబంధింత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, డిఈఈ క్రిష్ణలత, మనోహర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు అంజద్ బాషా, దామోదర్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు అనిల్, వలి, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాల పనితీరు పై పరిజ్ఞానం పెంచుకోండి





**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .**

**వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని , ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన ... జిల్లా ఎస్పీ .**

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్**..కర్నూలు పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ శుక్రవారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు.

ఏ.కె 47, %బా=% , ఫిస్టల్ ల ద్వారా జిల్లా ఎస్పీ గారు ఫైరింగ్ సాధన చేశారు.

**ఆయుధ నైపుణ్యాలను పరీక్షించారు.**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలం, దిన్నేదేవరపాడు గ్రామ దగ్గర ఉన్న జగన్నాథగట్టు సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బందికి 2024 సంవత్సరంకు గాను 5 రోజుల పాటు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.

ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశ%శీ% చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోర్లగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర కార్తీక పూజలు.



**ఉసిరిక చెట్టు కింద కార్తీక పూజలు - గ్రామ వన భోజన కార్యక్రమం.**

**బేతంచెర్ల నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్.** బేతంచెర్ల మండలంలోని గోర్లగుట్ట గ్రామ ప్రజలందరూ ఐక్యమై బేతంచెర్ల పట్టణం నుండి గోర్లగుట్ట కు పోవు రహదారి( బేతంచెర్ల టూ బనగాన పల్లె ) లో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రక్కననే ఉన్న ఉసిరి చెట్టుకు శుక్రవారం కార్తీక పూజలు చేశారు. ఆలయ పూజారి, శివస్వాములు, అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పూజా కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు వన భోజన విశిష్టత గురించి, కార్తీక మాసం నెల రోజులు కార్తీక పురాణం విన్నా, చదివినా అత్యంత పుణ్యం కలుగుతుందని అని అన్నారు. కార్తీక మాసంలో విశేషంగా ఆచరించే వన భోజనాల సాంప్రదాయంఈనాటిదికాదు. అనాది కాలం నుండే వస్తున్నదని అన్నారు.ఎవరైతే కార్తీక మాసంలో వన భోజనం చేస్తారో వారికి ఉత్తమ గతులు కలుగుతాయని శాస్త్ర వచనం. కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తే, అశ్వ మేధ యాగం చేసినంత ఫలం అనిఅన్నారు.ఉసిరి చెట్టు కిందనే ఎందుకు చేయాలంటే, ఉసిరి చెట్టును ధాత్రి చెట్టు అంటారు.ఈ చెట్టు క్షమాగుణానికి ప్రతీక అని ఉసిరి చెట్టు శ్రీ



లక్ష్మీ దేవిస్వరూపం. శ్రీలక్ష్మీ దేవి ఎక్కడుందో శ్రీ మహా విష్ణువు కూడాఅక్కడే ఉంటారని అంటారు.అందుకే ఉసిరి చెట్టు దగ్గర కార్తీక మాసం పూజలు, కార్తీక దీపాలు, వన భోజనాలు చేయుట ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల విశ్వాసం అని తెలిపారు. గోర్లగుట్ట గ్రామ నివాసి గంగబోయిన తెలుగు నాగమద్దయ్య వంటలు మంచి రుచి కరమని వన భోజనానికి వచ్చిన ప్రజలు అనుకున్నారు.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు






**-రోబోటిక్ శస్త్ర చికిత్సలతో మెరుగైన ఫలితాలు**

**-ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్.** ):భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు.సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ "రోబోటిక్ శస్త్ర చికిత్స-ప్రయోజనాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ రోబోటిక్ శస్త్ర చికిత్స వలన మరింత మెరుగైన నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు రోబోటిక్ యంత్రాన్ని సమన్వయం చేస్తారన్నారు.గుండె పోటు నివారణ అన్న అంశంపై యశోద ఆసుపత్రి ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ గురు ప్రకాష్ మాట్లాడుతూ తగిన వ్యాయామం క్రమం తప్పకుండా చేయడం, సరైన మితాహారం, దురలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా గుండెపోటు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. చాతిలో నొప్పి, నొప్పి మెడ, చేతులకు పాకినట్లు ఉండడం,ఒళ్లంతా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించి ఈసీజీ పరీక్ష, గుండెపోటు సంబంధించి రక్త పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. గుండెపోటు వచ్చినప్పుడు తగిన సమయంలో సత్వర చికిత్స అందిస్తే ప్రాణాపాయం తప్పించవచ్చున్నారు. గుండెపోటు నుండి కోలుకున్న తర్వాత యాంజియోగ్రామ్ పరీక్ష ద్వారా గుండె నాళాలలో ఉన్న సమస్యలు గుర్తించి దానికి సంబంధించిన చికిత్సలు చేయించుకోవడం అవసరం అన్నారు.

**వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు.**

ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ వసుధ రాణి,యశోద ఆసుపత్రి ఫిజీషియన్ డాక్టర్ నవీన్ రెడ్డి, మేనేజర్ పరమేష్ , ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి అక్బర్,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.



**బేతంచెర్ల నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మరియుజిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు పట్టణ ఆరోగ్య కేంద్రం 1, 3 మరియు బుగ్గాని పల్లె ఆరోగ్య కేంద్రాలను, శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో జరుగుతున్న ఎన్ సిడి -3.0 క్యాన్సర్ పరీక్షలను చేస్తున్న తీరును చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య కార్యకర్త మరియు ఆశాలు ప్రతిరోజు ఐదు ఇళ్లను సందర్శించి, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలలో క్యాన్సర్ నిర్ధారణ అయితే తగు మందులు, సూచనలు, సలహాలు ఇస్తారు. ఈ కార్యక్రమమునకు పట్టణ ఆరోగ్య కేంద్రాల లోని

వైద్యులు డాక్టర్ ప్రియాంక, తస్లీమ మరియు గాయత్రి పాల్గొన్నారు. ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశాలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**-వక్ఫ్ బచావో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21 .పల్లె వెలుగు న్యూస్** :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు భూములను ప్రైవేటు వ్యక్తులకు ధార దత్తం చేసేందుకు కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు భూములు సవరణ బిల్లు కమిటీ పేరుతో ముసాయిదా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని. విజయవాడ నగరంలోని ఎంబి భవన్.రాఘవయ్య పార్క్ ఎదుట . నవంబర్ 24వ తేదీ లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక "వక్ఫ్ బచావో "పేరుతో రాష్ట్ర సదస్సులు జయప్రదం చేయాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఇన్సాఫ్ సీనియర్ నాయకులు సలాం ఖాన్. ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు. ఎస్ రియాజ్.ఎస్ జిలాన్ భాష. ఎస్ మజీద్ మియా ఒకప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగాకోట్లాది రూపాయలు విలువ గలిగిన వక్ఫ్ బోర్డు ఆస్తుల వివరాలు తాతా ముత్తాతలు నాటి నుండి డాక్యుమెంట్స్ చూపించాలని తెలపడం దుర్మార్గమని. వక్ఫ్ సవరణ బిల్లు కమిటీ చైర్మన్ పాల్ బిజెపి పార్లమెంటు సభ్యుడని కేంద్రానికి అనుకూలంగా వ్య హ రిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు తెలియజేసిన ఏకపక్షంగా నిర్ణయాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరుగు నవంబర్ 24 తేదీ జరుగు "వక్ఫ్ బచావో" రాష్ట్ర సదస్సులో రాష్ట్రంలో ఉన్న మైనార్టీలు. మైనార్టీ సంఘాల నాయకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పై నాయకులు తెలిపారు.


## స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్టు సంఘము నూతన కార్యవర్గ ఏకగ్రీవం



**కర్నూలు .పల్లె వెలుగు న్యూస్** స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్టు సంఘము కర్నూలు ప్రార్థనా మందిరానికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎలక్షన్ కమిషన్ సభ్యులు తెలిపారు. కర్నూలు లోని శ్రీనివాస నగర్ వద్దనున్న స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్టు సంఘము చర్చ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. చర్చ్ కు సంబంధించిన ఎన్నికలు నిర్వహించుటకు ముందుగానే అందరికీ తెలియపరిచామని వారు తెలిపారు. పదిమంది కార్యవర్గ సభ్యులకు సంబంధించి మొదటి విడతలో ఐదు మంది నామినేషన్ వేయగా అందులో ఒకరు ఉపసంహరించుకోవడంతో నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని రెండో విడతలో 5 మంది నామినేషన్ వేయడంతో పోటీ లేనందున ఏకగ్రీవంగా అందరినీ ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిషన్ చైర్మన్ యన్.చంద్రశేఖర్ తెలినారు. నూతనంగా ఎన్నుకున్న సభ్యుల వివరాలు ఆయన తెలిపారు. 1. .గ్లోరి ప్రకాష్. జనరల్ బాడీ చైర్మన్. 2. %బా%. రవిచంద్ర కాంత్. సెక్రటరీ. 3. డేవిడ్ పాల్. ట్రెజరర్. 4. . జాన్ బోయల్. స్టాండింగ్ కమిటీ సెక్రటరీ. 5. రాజశేఖర్. సీనియర్ డీకాన్. 6. సరోజమ్మ. సినియర్ డీకానస్. 7. . బేబీ రాణి. సండే స్కూల్ సూపరింటెండెంట్. 8. వసుంధర దేవి. యూత్ డైరెక్టర్. 9. జోసఫ్ మనోహర్. ప్రాపర్టీ కమిటీ చైర్మన్.10. దేవ కృప. మహిళా అసోసియేషన్ ప్రసిడెంట్. వీరు 24వ తేదీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. వీరి పదవీ కాలం 1 సంవత్సరం పాటు ఉంటుందని చర్చ్ అభివృద్ధి కి వీరు సహకరించాలని ప్రస్తుత జనరల్ బాడీ చైర్మన్ గిడియాన్ గాడి కోరారు.చర్చ్ నందు ఒకే కమిటీ ఉండాలన్న ఉద్దేశ్యం తో ఎన్నికలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గిడియాన్ గాడి తో పాటు చంద్రశేఖర్, కృపాదానం,ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు.. ప్రాథమిక విధులను విస్మయించకూడదు..





## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జేసీ అదితి సింగ్ తోకలిసి.. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దర్లతో సమీక్ష సమావేశం

**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల కేటాయింపు విషయంలో.. ప్రాథమిక విధులను విస్మయించకుండా.. ఎస్.ఓ.పి. ప్రకారం బాధ్యతలనునిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జేసీ అదితి సింగ్.. డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు లతో కలిసి.. ఆర్డీవోలు, మండల తహశీల్దార్లతో భూముల రీ సర్వే, భూ రికార్డుల స్వచ్చీకరణ, ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్, భూసేకరణ రెవెన్యూ శాఖలో పెండింగ్ అంశాలు తదితరాలపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రతి పౌర సేవలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. డిసెంబర్ 1వ తేదీ నుండి ప్రతి రెవెన్యూ కార్యాలయంలో ఈ-ఆఫీస్ నిర్వహణ పక్కగా జరగాలని సూచించారు.ప్రధానంగా.. రెవెన్యూ శాఖలో ఎక్కడా కూడా పెండింగ్ పెండింగ్ అంశాలు కనిపించకూడదని డివిజనల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల స్వచ్చీకరణ, మ్యుటేషన్స్, ఆర్ఓఆర్, ఎంక్రోచ్ మెంట్, వెబ్ ల్యాండింగ్, రీసర్వే ప్రక్రియలో అన్ని పనులను రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు.

రెవెన్యూ కార్యాలయాల్లో.. విఆర్వో స్థాయి నుండి డిఆర్వో స్థాయి వరకు... ప్రతి అంశాన్ని ఫైల్ రికార్డ్ నిర్వహణ ఖచ్చితంగా చేపట్టాలన్నారు. కార్యాలయాల్లో ఏ అధికారి మారినా రికార్డుల నిర్వహణ మాత్రం మారకూడదన్నారు. ఎక్కడయినా రికార్డులు లేవనే సమాధానం వస్తే.. శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో ప్రతి గ్రామానికి సంబంధించి భౌగోళిక, సామాజిక అంశాలపై తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

ప్రభుత్వ భూమిని అడుగు కూడా.. కారణం లేకుండా ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే హక్కు రెవెన్యూ అధికారులకు లేదన్నారు. రెవెన్యూ శాఖలో కదిలే ప్రతి అధికారిక కాగితం.. ఎస్.ఓ.పి. ప్రకారమే జరగాలన్నారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల కేటాయింపు విషయంలో రెవెన్యూ అధికారులు... ప్రాథమిక విధులు, బాధ్యతలనువిస్మయించకూడదని సూచించారు. రెవెన్యూ శాఖలో ఎక్కడైనా నిర్లక్ష్యం, అలసత్వం, దుర్వినియోగం జరిగిందని తన దృష్టికి వస్తే.. సహించేది లేదన్నారు.

జిల్లాలో భూసేకరణ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రభుత్వ సర్వీసుల కోసం వచ్చే సర్వీసు రిక్వెస్టులను పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయం లోపు క్లియర్ చేయాలన్నారు. జిఎస్ డబ్ల్యు సేవలను ఎలాంటి సంకేతిక లోపాలు లేకుండా సమర్థవంతంగా, పారదర్శకంగా సంతృప్తికరంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన పిటిషన్లకు అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారం కాదగిన సమస్యలను అక్కడే పరిష్కరించాలన్నారు. వారానికి కనీసం 3 గ్రామ సభలునిర్వహించేలా.ప్రణాళికలురూపొందించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జాన్ ఇర్విన్ (కడప), సాయిశ్రీ (జమ్మలమడుగు), భానుశ్రీ (పులివెందుల), చంద్ర మోహన్ (బద్వేలు), సర్వే ల్యాండ్స్ ఎడి మురళీక్రిష్ణ, సెక్షన్ ఆఫీసర్లు, మండల తహశీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు , సూపరింటెండెంట్లు తదితరులు హాజరయ్యారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు స్థలం కేటాయించాలి



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, పేదలు నివసిస్తున్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని పెద్దటేకూరు గ్రామంలో మసీద్ సెంటర్

నుంచి ర్యాలీగా బయలుదేరి, పెద్దటేకూరు సచివాలయం వరకు సుమారు 50 కుటుంబాల (మంది)తో ర్యాలీ నిర్వహించి, పెద్దటేకూరు సచివాలయం దగ్గర "ధర్నా" కార్యక్రమానికి సీపీఐ నాయకులు పుల్లన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నగర సహాయ కార్యదర్శి దంభోళ%శీ% శ్రీనివాసరావు. సచివాలయం సెక్రెటరీ సంజీవరావుకు వినుపత్రము లబ్ధిదారులు తెచ్చిన అప్లికేషన్లు ఇచ్చి పై విషయాలను వివరించి విన్నవించుకోవడం జరిగింది పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నగర నాయకులు రామాంజనేయులు రాముడు పెద్దటేకూరు గ్రామ ప్రజలు కే మనిషా తులసి శివ సుమతి చాకలిరంగన్న సుధాకర్ గిడ్డయ్య సంజన రామలక్ష్మి మహమ్మద్ వలి లబ్ధిదారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రజక బంధు పథకాన్ని అమలు చేయాలి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 . పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా రజక సామాజిక వర్గం నూటికి తొంబై శాతం మంది తెలుగుదేశం పార్టీ లోనే ఉంటూ పార్టీకి సేవ చేస్తున్నారని,అందుకోసమే రాష్ట్ర వ్యాప్తంగా రజక బంధు పథకాన్ని అమలు చేయాలని ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక సోమవారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని 26 జిల్లాలలో రజక వెల్ఫేర్ అండ్ మోనిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర టిడిపి కార్యాలయంలో ఒక వినతి పత్రాన్ని కూడా అందజేయడం జరిగిందని అన్నారు. గతంలో వైయస్సార్సీపి ప్రభుత్వం రజకుల జీవన విధానంపై ఉక్కు పాదం మోపిందని గత సాధారణ ఎన్నికల్లో బీసీల పై వైయస్సార్సీపి సవతల్లి ప్రేమ చూపిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావాలని ఒక సంకల్పంతో రజక సామాజిక వర్గం కృషి చేసిందని, కానీ నామినేటెడ్ పదవుల కేటాయింపులో పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో ఉన్న మిగతా సామాజిక వర్గాలకు చెందిన ఉన్నత వర్గాల వారికి మాత్రమే టీడీపీ ప్రభుత్వంలో సమన్యాయం జరిగిందని తెలిపారు. రజక కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నామినేటెడ్ పదవి కేటాయింపులో నంద్యాల జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గత ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్తామని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు రజకులకు టీడీపీ అండగా ఉంటామని చెప్పారని, అధికారంలోకి రాగానే టీడీపీ ప్రభుత్వం రజకుల సమస్యల పై అసెంబ్లీలో ఏ మంత్రి కూడా చర్చించక పోవడం చాలా బాధాకరం అని తెలిపారు. రైతుల కోసం రైతు బంధు పథకాన్ని అమలు చేసినట్లు గానే, రజక సామాజిక వర్గం సంక్షేమం కోసం రజక బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రజక సామాజిక వర్గానికి చెందిన జీఓ నెంబర్ 343, జీఓ నెంబర్27లను అమలు చేయాలని ఆయన కోరారు.

# నగరంలో చెత్త కుప్పలు కనిపిస్తే కఠిన చర్యలు.





## నిర్దిష్ట సమయంలో వాహనాలు చెత్త సేకరణకు వెళ్ళాలి. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** పక్కన, వీధుల్లో ఎక్కడైనా చెత్త కుప్పలు కనిపిస్తే సంబంధిత సిబ్బందిపైన, చెత్త వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను హెచ్చరించారు. నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది విధులపై శుక్రవారం సాయంత్రం కచ్చపి ఆడిటోరియం లో శానిటరీ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ఆయా వార్డుల్లో వార్డుల్లో మెస్త్రీలు, శానిటరీ సెక్రటరీలు ఏ మేరకు పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం సరిగా లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఏ వార్డులో అయినా, వీధిలో అయినా రోడ్లపైన చెత్త కుప్పలు కనిపించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టేందుకు ఐదు వార్డులకు ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నామని అన్నారు.ఇంటింటికి చెత్త సేకరణకు ప్రతి వాహనం నిర్దిష్ట సమయంలో వెళ్లేలా చూడాలని అన్నారు. నగరంలో ఉత్పత్తి అయిన చెత్త మొత్తం తూకివాకంకు తరలించి నిర్వహణ చేయాలని అన్నారు. ప్రతి వాహనం ఏ వార్డుల్లో వెళుతుంది, వాహనంతో ఎవరు వెళుతున్నారని స్పష్టమైన షెడ్యూల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం హాజరు నమోదు అయిన వెంటనే ప్రధాన వీధులను శుభ్రం చేస్తూ, చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. అటు తరువాత వీధుల్లో ఇంటింటి చెత్త సేకరణ చేయాలని అన్నారు. సేకరించిన చెత్తను నేరుగా చెత్త సేకరణ కేంద్రానికి తరలించాలని, అక్కడ నుండి తూకివాకం లోని చెత్త నిర్వహణ కేంద్రానికి తరలించాలని అన్నారు. నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త పూర్తిగా నిర్వహణ కేంద్రానికి తరలించడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయని, పునరావృతం ఐతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు ట్రాక్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరంలో సి.సి. కెమెరా లు ఏర్పాటు చేయనున్నామని, ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, శానిటరీ సెక్రటరీ లు, మేస్త్రి లు పాల్గొన్నారు.

# ఘనంగా సేవ్ ఇండియా సేవ్ లైఫ్ కార్యక్రమం.



**నంద్యాల బ్యూరో:- నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ మూడవ బ్రాంచ్ నందు ఘనంగా సేవ్ ఇండియా సేవ్ లైఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టు టౌన్ ఎస్ఐ సురేష్ పాల్గొని రాష్ట్ర నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని తెలుపుతూ" భద్రత జీవితానికి నేస్తం. అది లేకుంటే నీ జీవితం అస్తవ్యస్తం". అనే నినాదంతో రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల జరిగే పరిణామాలు,తల్లిదండ్రులు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు.ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని తెలుపుతూ, అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు వాహనదారులకు పుష్పాలు ఇచ్చి ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని", స్లో డ్రైవ్ సేవ్ లైవ్స్", "ఏ ఫాస్ట్ డ్రైవ్ కుడ్ బి యువర్ లాస్ట్ డ్రైవ్ "అనే నినాదంతో ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ పాఠశాల నుండి గవర్నమెంట్ హాస్పిటల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, విద్యార్థులందరూ మానవహారం నిర్వహించి, రోడ్డు సేఫ్టీ నినాదాలతో,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల ఏజీఎం సురేష్ ,ఆర్ ఐ కోటయ్య చౌదరి, ప్రిన్సిపాల్ మౌలాభి మేడం , డీన్ షాలు ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ



**కొత్తపల్లి: నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్** పనులు కల్పించలేదని, ఉద్యోగులకు హార్టికల్చర్ కల్పించాడన్న ఆరోపణతో ముసలిమడుగు ఫీల్డ్ అసిస్టెంట్ దాసుపై శుక్రవారం ఆత్మకూరు క్లస్టర్ ఏపీడీ అన్వరాభేగం ఏపీఓ హరికృష్ణ. సర్పంచు జమిలాభిలతో కలసి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-2024 జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం, దాని అనుబంధ శాఖల పనులపై జూలైనెల 23 తేదిన 17వ సామాజిక తనిఖీ ప్రజావేధి బహిరంగ ఎంపీడీఓ కార్యాలయం ముందు జరిగిందన్నారు. అందులో ముసలిమడుగు ఫీల్డ్ అసిస్టెంట్ దాసు కొంతమందికి మాత్రమే పనిపెట్టడం, ఉద్యోగం కలిగినవారికి హార్టికల్చర్ ద్వారా పనులు కల్పించడం, గ్రామ వలంటీర్లకు తనకు నచ్చిన వారికి వారం రోజులు పనికల్పించడం, మిగిలిన వలంటీర్లకు అస్సలు పని కలిపంచకపోవడం వంటి విషయాలపై ప్రజలనుంచి పిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో పాటు 65 మంది రైతులు హార్టికల్చర్ ద్వారా సాగుచేసిన మొక్కలు చిన్నగా ఉన్నాయని సామాజిక తనిఖీ సిబ్బంది తనిఖీలో తెల్చడంతో ఉన్నతాధికారులు విచారణ చేయాలని ఆదేశించారన్నారు. అందువల్ల విచారణ చేశామని నివేధికలు ఉన్నతాధికారులకు పంపుతామని తదుపరి చర్యలు ఉన్నతాధికారుల అదేశాలతో తీసుకుంటామని వెల్లడించారు.





## మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ

**మహానంది నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీల్లో 10 బహుమతులు వచ్చినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల బాపట్లలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు జరిగిన 2వ పేస్ క్రీడా పోటీల్లో, 19 మంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొనగా,విశేష ప్రతిభ కనబరిచి 10 బహుమతులు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ఓ ఎస్ ఏ ప్రొఫెసర్,హెడ్ డాక్టర్.విజయ్ భాస్కర్,కల్చర్ కమిటీ డాక్టర్.స్వరాజ్యలక్ష్మి,డాక్టర్ .గీతా శిరీష,డాక్టర్ శివజ్యోతి,ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి,విద్యార్థులను అభినందించారు.

# వైభవంగా పల్లకీ సేవ

## పల్లకీ సేవ నిర్వహిస్తున్న వేద పండితులు



**మహానంది,** మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవను ఆలయ వేదపండితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణమంటపంలో ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీనులు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ఎస్ శ్రీనివాసులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తవిశి కొండ ఉపాధి కూలీల పనులను పరిశీలించిన ఎంపీడీఓ

**బేతంచెర్ల నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్ .** బేతంచెర్ల మండలం తవిశి కొండ గ్రామము ఉపాధి కూళీలు పనిచేయు ప్రదేశము దగ్గరకువెళ్లి బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధికారి ఫజల్ రహమాన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉదయయం 7 గంటలకు పని ప్రదేశం దగ్గరకు వచ్చి 11 గంటల వరకు పనిచేసుకోవాలని నిర్నీత కొలతలు ప్రకారం 300 రూపాయల కూలీ అందుతుందని అన్నారు. అలాగే పని ప్రదేశంలో మంచినీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ మధు శేఖర్ మరియు ఉపాధికూళీలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు మొగ్గు చూపండి







## -జిల్లాలో 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్**):రైతులు అధిక లాభాలను ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగుపై మొగ్గ చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం రుద్రవరం మండలం పెద్ద కంబలూరు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభాలనిచ్చే ఆయిల్ ఫామ్ సాగుపై మొగ్గచూపి మంచి దిగుబడులు సాధించాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. జిల్లాలో ఆరు లక్షల ఎకరాల భూములలో రైతులు సాగు చేసుకుంటున్నారని ఇందులో దాదాపు 5 లక్షల ఎకరాలు వివిధ సాగునీటి ప్రాజెక్టులు, కాలువల కింద సాగునీరు అందుతుందన్నారు. ఉద్యాన పంటల కింద దాదాపు లక్ష ఎకరాలలో సాగవుతున్నాయని...ఇందులో 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని జిల్లాలో ఇంకా ఉద్యాన పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని రైతులకు లాభదాయకంగా ఆయిల్ ఫామ్ సాగు పంటల వైపు రైతులు ముందుకు రావాలన్నారు. వంట నూనెలలో అనేక హెచ్చుతగ్గులు ఉండడం వల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్ స్కీమును ప్రవేశ పెట్టిందన్నారు. ఇందులో భాగంగానే నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయని మొదటి విడతగా 100 హెక్టార్లు 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన తర్వాత నాలుగో సంవత్సరం నుండి దిగుబడులు ప్రారంభమవుతాయన్నారు.కోస్తా తీరం వెంట రోడ్లకు ఇరువైపులా ఆయిల్ ఫామ్ సాగు తోటలు అధికంగా ఉన్నాయని... అధిక వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే ఈ ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు తగినంత నీటి సౌకర్యం కల్పిస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఆయిల్ ఫామ్ సాగును చేపడుతున్నట్లు ఇప్పటికే నంద్యాల, కొత్తపల్లి, మిడుతూరు, ప్యాపిలి, బండి ఆత్మకూరు మండలాలలో ఆయిల్ ఫామ్ సాగవుతుందన్నారు. వచ్చే ఏడాది 1000 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రుద్రవరం మండలంలో ఎర్ర నేలలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమని రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించి ఆర్థిక ప్రయోజనం పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే లాభాల గురించి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ఆసక్తి కలిగి ఉన్న రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, డ్వామా పిడి జనార్దన్ రావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. అంతకుముందు మహానంది మండలం గాజులపల్లి గ్రామ రైతు వేసిన ఐదు ఎకరాల రోజా పూల తోటను పరిశీలించి చక్కగా ఉందని ప్రశంసిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## తప్పి పోయిన టి. అఖిల్ కుమార్ ను తల్లికి అప్పగింత
### - బేతంచెర్ల పోలీసులు.



**బేతంచెర్ల నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల యుపిఎస్ క్రైం నెం.272/2024 యు/హెచ్. బాలుడు మిస్సింగ్ కేసులో బేతంచెర్ల ఎస్.ఐ రమేష్ బాబు మరియు వారి సిబ్బంది పీసీ.భాను ప్రకాశ్ లు,తప్పిపోయిన అబ్బాయగు తలారి అఖిల్ కుమార్ కొరకు, బేతంచెర్ల పట్టణంలోని సీసీ కెమెరాలు పరిశీలించగా, సదరు తప్పిపోయిన అబ్బాయి బస్టాండులో ఉదయం సుమారు 9:30 గంటలకు కనపడి, ఆ తరువాత మధ్యాహ్నం సుమారు 1:30 గంటలకు రైల్వే స్టేషన్ కు వచ్చి, రైలు ఎక్కి వెళ్ళినాడని, ఆ తర్వాత నంద్యాల రైల్వే స్టేషన్లోని సీసీ కెమెరాలు చూడగా, అక్కడ ట్రైన్ దిగి బయటకు వెళ్లినట్లు ఉండగా, ఆ తర్వాత నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లోని సీసీ కెమెరాలు పరిశీలించగా, అక్కడ అఖిల్ కుమార్ మహానంది బస్సు ఎక్కి వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు కాగా, నిన్నటి దినం అనగా 21.11.2024 గురువారం రాత్రి బేతంచర్ల ఎస్.ఐ మరియు వారి సిబ్బంది మహానందికి వెళ్లి, అఖిల్ కుమార్ కొరకు మహానంది దేవస్థానం అంతటా పరిశీలీ స్తుండగా, 22.11.2024 వతేది శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయాన మహానంది దేవాలయ పరిసర ప్రాంతంలో అఖిల్ కుమార్ కనపడగా, అతనిని బేతంచర్లకు తీసుకుని వచ్చి, అఖిల్ కుమార్ తల్లి అయిన తలారి సుబ్బమ్మకు అప్పగించడం జరిగిందని బేతంచెర్ల పోలీసు వారు తెలియజేశారు.

## యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా పద్మావతి నగర్ లో వెలసిన శ్రీ కృష్ణ భగవాన్ మందిరం నందు మొట్టమొ దటిసారిగా యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఆదివారము (24-11-2024) ఏర్పాటు చేయడమైనది కావున నంద్యాల పట్టణ ముందు మరియు నంద్యాల పరిసరప్రాంతాలలోని యాదవ సోదరులు ,సోదరీమణులు కుటుంబ సమేతంగా విచ్చేసి జయప్రదం చేయాలని నంద్యాల యాదవ కార్తీక వనభోజన కమిటీ ద్వారా తెలియజేస్తున్నాము. ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూజా కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుంది కావున యాదవ పెద్దలు ,పిల్లలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల యాదవ కార్తీక కమిటీ బోదనం చంద్రశేఖర్ యాదవ్ పృథ్వీరాజ్ యాదవ్ విజయ గౌరీ యాదవ్ గొర్ల సత్యనారాయణ యాదవ్ పార్థసారధి యాదవ్ చంద్రుడు యాదవ్ తదితరులు పిలుపునిచ్చారు.

# రాయలసీమ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సీఎం చంద్రబాబు

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హర్షం

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 ..పల్లె వెలుగు న్యూస్**):కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నాయకుడు చంద్రబాబు అని

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్.అన్నారు. మంత్రి వర్గంలో దీనిపై తీర్మానం చేయడం, మండలిలో బిల్లు ప్రవేశపెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కూడా అదేనన్నారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానులంటూ ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు తప్ప.. చేతల్లో చూపలేదన్నారు. అందుకే న్యాయవాదులతో పాటు రాయలసీమ ప్రజల్లో ఒకింత ఆగ్రహం ఉండేదన్నారు. ఎన్నికల ముందు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీ మేరకు టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు మొదలు పెట్టిందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు మొదలు పెట్టాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్కు లేఖ రాసినందుకు మౌలానా ముస్తాక్ అహ్మద్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలోనూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పా టుకు తీర్మానం చేయడం సంతోషంగా ఉంద న్నారు. రాయలసీమ ప్రాంతానికి ఇక నుంచి అన్నీ మంచి రోజులే ఉంటాయని మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు.



## బహుజనులకు స్పూర్తి ఝల్కరీబాయి

**కర్నూలు బ్యూరో. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్** బహుజనులకు స్పూర్తి వీరనారీ ఝల్కరీబాయి అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలులోని బి క్యాంపు నందలి మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఝల్కరీబాయి 194 వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఝల్కరీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరితో పాటు మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీ రాజ్యానికి రాణి అయిన లక్ష్మీబాయికి మహిళా సైన్యాధిపతి అయిన ఝల్కరీబాయి ధైర్యసాహసాలు బహుజన మహిళలకు స్పూర్తినిస్తాయని వారు తెలిపారు. 1830 నవంబర్ 22 న ఝాన్సీ లోని భోజ్ లా గ్రామంలో కోరి కులంలో నిరుపేద కుటుంబంలో ఝల్కరీబాయి జన్మించారు. ఝల్కరీబాయి చిన్నతనంలోనే పులితో పోరాడి దానిని హతమార్చిన సాహసాన్ని గ్రామ ప్రజలు కొనియాడారు. ఝల్కరీబాయి ధైర్యసాహసాలు తెలుసుకున్న రాణీ లక్ష్మీబాయి సైన్యంలో చేర్చుకుని సైన్యాధిపతిగా నియమించారు. ఝాన్సీ రాజ్యం పై బ్రిటీష్ సైన్యం యుద్ధానికి రాగా రాణి లక్ష్మీబాయి స్థానంలో ఝల్కరీబాయి యుద్ధం చేశారు. ఝల్కరీబాయి తన బిడ్డను వీపున కట్టుకుని బ్రిటీష్ సైన్యం పై వీరోచితంగా పోరాడారు. ఝల్కరీబాయి ధైర్య సాహసాలకు తెలివికి తెగువకు బ్రిటీష్ అధికారులు ఆశ్చర్య పోయారు. ఝల్కరీబాయి ని పట్టుకుని నిర్బంధించి లక్ష్మీబాయి ఆచూకీ చెప్పమని బ్రిటీష్ సైన్యం చిత్రహింసలు పెట్టారు. ఆ తర్వాత ఝల్కరీబాయి ని చంపేశారు. చరిత్ర మరుగున ఝల్కరీబాయి ని తొక్కిపెట్టిన ఆధిపత్య కులాల కుట్రలు ఎంతోకాలం సాగవని బహుజనులు మేల్కొన్నారని వారు తెలిపారు.

# నదుల అనుసంధానంపై రాయలసీమ ప్రజాసంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి

## -ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్**):గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించి నదుల అనుసంధానం ద్వారా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి ప్రకటనను ఆహ్వానిస్తూ రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధిపై కొన్ని కీలక అంశాలను పొందుపరుస్తూ చంద్రబాబునాయుడు కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి లేఖ వ్రాసారు.ఈ సందర్భంగా శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ గోదావరి నదీ జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా కృష్ణా నదికి, అక్కడి నుంచి వైకుంఠపురం బ్యారేజికి మళ్ళించడం ద్వారా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని స్వాగతిస్తున్నామని బొజ్జా తెలిపారు.815 టీఎంసీ లకు పైగా కృష్ణా జలాలు సముద్రంలో చేరుతున్నాయని ముఖ్యమంత్రి ఆవేదనతో చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, ఈ పరిస్థితికి కారణమైన రాయలసీమ సాగునీటి నిర్మాణాల దుస్తితిని ఆయన వివరించారు.అసంపూర్ణంగా ఉన్న రాయలసీమ సాగునీటి నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పూర్తిచేసి రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలను వినియోగించుకునే పరిస్థితిని కల్పించాలని కోరారు.కృష్ణా జలాల నీటి లభ్యత వున్నప్పటికీ రాష్ట్ర విభజన చట్టంలో అనుమతించిన తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా, వెలుగొండ ప్రాజెక్టుల మౌలిక నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం వలన మరియు శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను సక్రమంగా అమలు పరచకపోవడం వల్ల ఆయకట్టుకు నీరందని పరిస్థితిపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.నాగార్జున సాగర్ దిగువ నుండి ప్రకాశం బ్యారేజి వరకు కృష్ణా డెల్టాకు చట్టబద్ధంగా లభించే 101 టీఎంసీ ల నీటిని కృష్ణా డెల్టా వినియోగించుకోకపోవడం వలన ఒకవైపు ఈ జలాలు వృధాగా సముద్రం పాలవుతుంటే మరొకవైపు ఇదే కృష్ణా డెల్టా పరిరక్షణ కోసం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తరలించడం వలన శ్రీశైలం రిజర్వాయర్ పై ఒత్తిడి పెరగడంతో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ఆయకట్టుకు సాగునీరు లభించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని అధిగమించాల్సిన అవసరం వుందని లేఖలో స్పష్టం చేశారు.దుమ్ముగూడెం - నాగార్జునసాగర్ టైల్పాండ్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అందించేలాగా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నప్పటికీ, దానికి బదులుగా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించే కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వం, గోదావరి జలాలను నాగార్జునసాగర్ లో నిలువ ఉంచి సాగర్ ఆయకట్టుకు నీరు అందించాలని తద్వారా శ్రీశైలం రిజర్వాయర్ ను పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వినియోగించే లాగా ప్రణాళిక చేపట్టాలని కోరారు.



రాయలసీమలో సాంప్రదాయక సాగునీటి వనరులైన చెరువుల పరిరక్షణ చేపడుతూనే పెన్నా, దాని ఉపనదుల పునరుజ్జీవం కోసం ప్రత్యేక రాయలసీమ పర్యావరణ పరిరక్షణ కమీషన్ ఏర్పాటు చేయాలి.

ప్రతి ఎకరాకు నీరు అందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధించి, సంపద సృష్టించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టే దశలో రాయలసీమ రాయలసీమ ప్రజా సంఘాల సూచనలు, అభిప్రాయాలను వెల్లడించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అనుమతి ఇవ్వాలని బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గిరిజన ప్రజలలో మార్పు చైతన్యము రావాలి




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 . .పల్లె వెలుగు న్యూస్** భగవాన్ అ బ్రిస్సా ముండా జయంతి జన చైతన్య గౌరవ్ దివస్-24 లో భాగంగా రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల ఎన్సిసి బాయ్స్ మరియు గర్ల్స్ విభాగం వారి ఆధ్వర్యంలో మహానంది మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి ఆదేశాల ప్రకారం ప్రగతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిసి కాడట్స్ విద్య ఆవశ్యకత గురించి వివరించి చెప్పారు చార్టుల రూపంలో వివరించి చెప్పారు. భారతదేశంలో గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్నారు ఆంధ్రప్రదేశ్ లో కూడా గిరిజన ప్రజలు ఉన్నారు.గిరిజన ప్రజలు బాగా చదువుకోవడం వలన వారిలో జీవితం ప్రమాణం ప్రమాణాలు పెరుగుతాయి దీనివల్ల వారు భారతదేశం అభివృద్ధికి దోహదం చేస్తారు అది దేశానికి అవసరం కూడా అందువలన కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాలను చేపడుతున్నాము.. సందర్భంగా ప్రగతి రెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రజలలో కూడా మార్పు రావాలి వాళ్లు కూడా బాగా చదువుకోవాలి వారికి ఉన్న హక్కులు చట్టాలు రిజర్వేషన్ సౌకర్యాలకు గురించి తెలుసుకోవాలి.


గిరిజన ప్రజలలో చైతన్యము విద్యా వికాసము జరిగినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఇది దేశానికి ఎంతో అవసరమని అన్నారు ఈ సందర్భంగా గిరిజన విప్లవ నాయకుడు భగవాన్ బిర్సా ముండా త్యాగాలను కృషిని మరువకూడదని అన్నారు. ప్రజలలో చైతన్యం తీసుకొని రావడానికి ఇలాంటి మహానుభావులు ఎంతో కృషి చేశారని ఆ కృషిని మనము స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

అలాగే సుగాలి మిట్ట అభాండాతాండాలో ఉన్న గిరిజన మహిళలకు పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాండ మహిళలను పిల్లలను ఉద్దేశించి ప్రగతి రెడ్డి మాట్లాడుతూ మీ అభివృద్ధి కోసం ప్రభుత్వము ఎంతో డబ్బులు ఖర్చు పెడుతుందని మీరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా సారా వినియోగము తగ్గించుకోవాలని దాని తయారు చేయడం కూడా మానివేయాలని అన్నారు పిల్లలను బాగా చదివించండి. చదువు వల్ల విజ్ఞానము ఉపాధి అభివృద్ధి సౌకర్యవంతమైన జీవితము లభిస్తాయి అని అన్నారు. గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను భాషలను గౌరవించాలని గుర్తించాలని ఈ సందర్భంగా ప్రగతి రెడ్డి అన్నారు. వారికి వ్యతిరేకంగా పోరాడిన భగవాన్ బిర్సా ముండా జ్ఞాపకార్థం గౌరవం గౌరవార్థం కోసం నవంబర్ 15 నుండి 24 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారి సేవలు విద్యార్థులు తెలుసుకోవాలని గిరిజన ప్రజలలో చైతన్యం తీసుకోవాలని ఈ అవగాహన కార్యక్రమాలు ఈ పది రోజులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలలో ఎన్సిసి క్యాడేట్స్ విద్య ఆరోగ్యము పరిశుభ్రత భాషలు సాంప్రదాయాలు ఉపాధి అవకాశాలు వంటి అంశాల పైన చార్టులు బొమ్మల



రూపంలో రచించి గిరిజన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ చైతన్య దాయకమైన చర్చలలో పాల్గొంటూ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమానికి నాంది పలికారు ఈ సందర్భంగా విద్యార్థులను వారు చేసిన కృషిని ప్రశంసిస్తూ కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్య ప్రగతి విద్యార్థులను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు కూడా స్ఫూర్తి పొందాలని అన్నారు. ఎన్సిసి క్యాడేట్స్ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు కూల్ డ్రింకులు పంచారు. అలాగే ఆ గిరిజన మహిళలకు పిల్లలకు బిస్కెట్లు కూల్ డ్రింకులు పంచారు. కార్యక్రమంలో కళాశాల 40 మంది ఎన్సిసి బాయ్స్ మరియు గర్ల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బస్సు సౌకర్యాన్ని కలిగించిన కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి కి ఎన్సిసి క్యారెట్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లలితా సరస్వతి ఎన్సిసి ఆఫీసర్ కమల్ ఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.







# శారీరక దృఢత్వం మానసిక వికాసం కొరకు వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ నిర్వహణ.

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయం ఎదురుగా గల మైదానం నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులు మరియు వారి సిబ్బందితో వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఈ వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తప్పనిసరిగా సాయుధ బలగాల సిబ్బంది సివిల్ పోలీసులు అందరూ హాజరుకావాలని తెలియజేశారు. పెరేడ్ డ్రిల్ చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుంది. ప్రతి శుక్రవారం పోలీస్ డ్రిల్ మాత్రమే కాకుండా యోగ ఫిజికల్ ట్రైనింగ్ మొదలగునవి నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల పోలీస్ డ్యూటీలలో ఉన్న అందరూ ఒకే చోట కలవడం ద్వారా సమస్యలు అధికారులకు తెలియజేయడం మరియు ఈ పెరేడ్ డ్రిల్ కార్యక్రమం ఒక రీఫ్రెష్ కోర్సులా సిబ్బందికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు నంద్యాల సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి , డి.ఎస్.పి శ్రీనివాసులు , సాయుధ బలగాల సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.





# నేరాల కట్టడికి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి





## -లాడ్జీల యాజమాన్యాలతో సమీక్షా సమావేశం

## -నంద్యాల టౌన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

**నంద్యాల క్రైమ్ . నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల టౌన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి , టౌన్ ఇన్స్పెక్టర్ ల ఆద్వర్యంలో రామక్రిష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు నంద్యాల పట్టణంలోని లాడ్జి యాజమాన్యాలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా జిల్లా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో బాగంగా లాడ్జిలపై నిఘా ఉంచాలని మరియు పట్టణ పోలీసుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా లాడ్జిల యందు తప్పనిసరిగా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎక్కువ రోజులు ఎవరు ఉంటున్నారు అటువంటి వారిపై నిఘా ఉంచి వారి వివరాలు పోలీసులకు అందించాలి. లాడ్జికి వచ్చిన వారి నుండి ఆదార్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి. మరియు వారి చిరునామాతోకూడిన పూర్తి వవరాలు తీసుకోవాలి. పట్టణంలో భవన నిర్మాణాల కొరకు చాలా మంది వివిద రాష్ట్రాల నుండి అనగా బిహార్,పచ్చిమ బెంగాల్,ఒరిస్సా,ఉత్తర ప్రదేశ్ మొదలగు ప్రాంతాల నుండి పని చేసుకొనుటకు కొత్త వారు రావడం జరుగుతుంది. అటువంటి వారిపై నిఘా ఉంచాలి. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా లాడ్జి యజమానులు తగిన చర్యలు తీసుకోవాలి. ఏదైనా అనుమానం ఉంటే తప్పనిసరిగా సంబందిత పోలీసు అదికారులకు సమాచారం అందించాలి. లాడ్జి యజమానులు తప్పనిసరిగా ప్రతి 24 గంటకు ఒకసారి ఎంతమంది కొత్త వ్యక్తులు వచ్చారు అనే విషయం సంబందిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలి. రోజూ రోజుకూ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు మరియు ముఖ్యమైన అన్ని వ్యాపార సముదాయాల యందు షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ, లాడ్జీల యందు మన్నిక కలిగిన సిసి కెమెరాలు స్వచ్చంధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల కట్టడికి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహాకరించాలని తెలియజేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్రాండ్ రౌండ్స్ తనిఖీ






## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా, ఈరోజు పలు విభాగాలైన %ఒూ% కౌంటర్లు, డయాగ్నోస్టిక్ బ్లాక్, మెడికల్ వార్డులు, %ుదీజణ% వార్డ్, ఫార్మసీ డిస్పెన్సరీ, %ణ×జు×జూ%, గ్యాస్ట్రో ఎంటలజీ, పేయింగ్ బ్లాక్, పాలిటివ్ కేర్ యూనిట్, ఆంకాలజీ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.

వేసవి కాలంలో ఔషధాల నిలువల కోసం రూఫింగ్‌తో ఫార్మసీ డిస్పెన్సరీలో మరమ్మత్తులను చేయనున్నట్లు తెలిపారు.

డైట్ విభాగంలో డాక్టర్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు అనంతరం ఏ డాక్టర్స్ వస్తున్నారో వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం రిజిస్టర్‌లో ఆహారం తీసుకున్న వైద్యులందరిని తనిఖీ చేసి వారి యొక్క సంతకాలు తీసుకోవాలని డైటీషియన్‌కు ఆదేశించారు.

ఆసుపత్రి ఆవరణలో నీరు పొంగి ప్రవహిస్తున్నా స్పందించకపోవడం మరియు సరిగా ఆపకపోవడంపై ముగ్గురు వాటర్ మ్యాన్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం వారికి మెమోస్ జారీ చేయాలని సి ఎస్ ఆర్ ఎం కి ఆదేశించినట్లు తెలిపారు.

స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆక్సిజన్ పైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే ప్రారంభించాలన్నారు.

డిశ్చార్జ్ మాడ్యూల్‌ను అప్‌లోడ్ చేయడానికి అన్ని యూనిట్లకు హౌస్ సర్జన్స్ మరియు పీజీ ల సేవలను ఉపయోగించుకోవాలని సంబంధించిన హెచ్చోడిలకు తెలిపారు.

ఫార్మసీ మాడ్యూల్‌ను ఫార్మసీ డి విద్యార్థుల తో అప్‌లోడ్ చేయాలని ఫార్మసీ అధికారికి సూచనలు చేసినట్లు తెలిపారు.

ల్యాబ్ అచ్చును అప్‌లోడ్ చేయడానికి ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ విభాగపు సిబ్బందికి సూచనలు చేసినట్టు తెలిపారు.

ఆసుపత్రిలో నీటి సమస్యను అధిగమించేందుకు బాలాజీ క్యాంటీన్ సంప్‌ను డయాగ్నస్టిక్ బ్లాక్‌కు అనుసంధానం చేయాలని హెల్త్ ఇన్‌స్పెక్టర్ మరియు %ఉూమీ×ణజ% ఇంజనీర్‌కు ఆదేశించారు.

ఆసుపత్రి అన్ని విభాగాలలో వాష్ రూమ్‌ల వద్ద డబ్బాలను ఉంచాలని మరియు మున్సిపాలిటీ సమన్వయంతో డంపింగ్ యార్డు నుండి వ్యర్థాలను ఎత్తివేయాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.

డిశ్చార్జి మాడ్యూల్‌లో డేటాను అప్‌లోడ్ చేయడానికి అన్ని వార్డులకు కంప్యూటర్లు మరియు ఇంటర్నెట్ సౌకర్యం అందించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.శ్రీరాములు,

డా.సీతారామయ్య, సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి, శ్రీ రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్, .సావిత్రి బాయి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.



# ఈశ్వర స్వామి దేవస్థానం లో ధార్మిక ప్రవచనాలు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 . పల్లె వెలుగు న్యూస్** ఈనెల 26వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు మండల కేంద్రమైన ప్యాపిలి లోని అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతిరోజు సాయంత్రం 6గంటల నుండి 8 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ తొగట సురేశ్ బాబుచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, అంకాల పరమేశ్వరి దేవస్థానం నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భజన మండలి సభ్యులచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రంగయ్య, ముద్దనూరు రామాంజనేయులు, కె. లక్ష్మీ సులోచన, కె.రాంప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయికి జైలు శిక్ష

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల: మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆకతాయికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డి రాంభూపాల్ రెడ్డి శుక్రవారం జైలు శిక్ష ఖరారు చేసినట్లు తాలూకా పోలీసులు తెలిపారు. వివరాల మేరకు నంద్యాల మండలం ఐలూరు గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం ఖలీల్ లు ల్ల గ్రామంలో రోడ్డును పోయే మహిళల పట్ల అసభ్యకరంగా సైగలు చేస్తూ ఇలలు వేస్తూ స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆకతాయి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి ఏడు రోజులపాటు శిక్షను ఖరారు చేసినట్లు తాలూకా పోలీస్ లు తెలిపారు.

# ఇండియన్ ఫుట్వేర్ షాపును ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 22 ..పల్లె వెలుగు న్యూస్** నంద్యాల సాయిబాబా టెంపుల్ దగ్గర మున్సిపల్ కాంప్లెక్స్ మూడో నెంబరు షాప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఫుట్వేర్ షాప్ ఓపెనింగ్ ఈరోజు శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ చేతులు మీదుగా ఇండియన్ ఫుట్వేర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ షాపులో సరసమైన ధరలకు మంచి క్వాలిటీ గల చెప్పులు లభించును .ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఇంచార్జ్ మనీయర్ ఖలీల్ అహ్మద్ ఐయూఎంఎల్ నాయకులు సలాం మౌలానా మౌలానా ఇమ్రాన్ పలు పార్టీలకు సంబంధించిన నాయకులు జమాతే తబ్లీ ముఫ్తీ రఫీ మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం జరిగినది.

# పార్టీలో పనిచేసిన మరికొందరికి పదవుల కోసం కృషిచేస్తా

## పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు ..పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశంపార్టీలో పనిచేసినటువంటి మరికొందరికి ప్రభుత్వ పదవులు ఇప్పించేందుకు కృషిచేస్తానని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ప్రభుత్వ పరంగా పదవులు పొందిన వారిని సన్మానించిన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో కుడా చైర్మన్ గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు కురువ ఫెడరేషన్ ఛైర్మన్ గా యం. దేవేంద్రప్ప, వాల్మీకి ఫెడరేషన్ చైర్పర్సన్ గా కప్పట్రాళ్ల బొజ్జమ్మ కి అవకావం లబించిందనీ, అలాగే కార్పోరేషన్లలో సభ్యులుగా రాష్ట్ర సివిల్సప్లైస్ డైరెక్టర్గా లక్ష్మీనారాయణ, టూరిజం డైరెక్టర్గా షేక్ ముంతాజ్, వాల్మికి పెడరేషన్ బి. సంజీవలక్ష్మీ, ఆర్యవైశ%ఱ% కార్పోరేషన్ కె. నాగేంద్రకుమార్, మాదిగ ఫెడరేషన్ దరూర్ జేమ్స్, మాల ఫెడరేషన్ పి. రవికుమార్, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ విజయకుమార్ కుర్వపెడరేషన్ శ్రీవెంకటరాముడు, శ్రీనివాసులు, శ్రీ రామక్రిష్ణ, ను సభ్యులుగా నియమించిన నారా చంద్రబాబునాయుడు కి, నారా లోకేష్ కి, పల్లా శ్రీనివాస్యాదవ్ కు ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం సభ్యులందరిని శాలువాలతో సత్కరించడం జరిగింది.

కార్యక్రమంలో పార్టీ నాయకులు వై. నాగేశ్వరరావుయాదవ్ పి.అమర్నాథ్రెడ్డి, మీనాక్షీ నాయుడు, డి. సుందర్రాజు, సోమిశెట్టి నవీన్, పెరపోగు రాజు, జె. తిరుపాల్బాబు,యస్, షేక్షావలిమొదలగు వారు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, త్రాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల, బ్యూరో నవంబర్ 23 :- పల్లె వెలుగు న్యూస్** జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, త్రాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టి పెండింగ్లో ఉన్న 73 పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడి లీలావతి తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 439 అంగన్వాడీ కేంద్రాలలో 231 టాయిలెట్లకు గాను 191 పూర్తయ్యాయని పెండింగ్ లో ఉన్న 40 టాయిలెట్ల నిర్మాణాలు, అలాగే 425 తాగునీటి పైప్ లైన్లకు గాను 390 త్రాగునీటి పైప్ లైన్ పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 33 త్రాగునీటి పైప్ లైన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లను ఆదేశించారు. ఇంకా మొదలుపెట్టని పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతిలో ఉన్న నిర్మాణాలు వెంటనే పూర్తి దశకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫీజుబులిటీ మేర ఎంతవరకు చేయగలిగితే ఆమేర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో 101 సాక్ష్యం అంగన్వాడీల ఏర్పాటుకు ప్రభుత్వం ఎంపిక చేసిందని ఈ మేరకు పోషక విలువలు, ప్లేయింగ్ కిట్స్ సరఫరాకు టెండర్లు ఖరారు చేసి 11 పోషక విలువలు గల పదార్థాలు మరియు ప్లేయింగ్ కిట్స్ ను ఎంపిక చేసామన్నారు. సరఫరా చేసిన కిట్స్ ను నిరుపయోగంగా ఉంచకుండా పిల్లలకు ఉపయోగపడేలా అందుబాటులో వుంచి వినియోగించాలన్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పైపులైన్ల ఏర్పాటుకు ఏఈలతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్, బేటి పడావో బేటి పచావో, 100 శాతం పోషణ్ అభియాన్ కిట్లు, పిల్లల హాజరు నమోదు శాతం, గ్రోత్ మానిటరింగ్, ఎఫ్ఆర్ఎస్, బాలామృతం, పాలు, గుడ్లు, తదితర అన్ని పారామీటర్లలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు మంచిగా పని చేస్తున్నాయన్న ఫీడ్బ్యాక్ ప్రజల నుండి రావాలని ఇందుకు సంబంధించిన అధికారులందరూ చురుకుగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పంచాయతీ కార్యదర్శి పై డిఎల్ పిఓ విచారణ



**మంత్రాలయం,పల్లె వెలుగు న్యూస్** మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామములో పంచాయతీ కార్యదర్శి మహేష్ పై డిఎల్ పీఓ శుక్రవారం విచారణ జరిపించారు. రచ్చుమర్రి గ్రామములో పంచాయతీకి సంబంధించిన 2019 నుండి 2024 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 వ ఫైనాన్స్ కింద మొదటి విడత, రెండో విడత నిధులు అలాగే జనరల్ ఫండ్ వచ్చిన నిధుల ద్వారా గ్రామంలో చేపట్టిన పనుల సమాచారం కావాలని గ్రామ పంచాయతి మహేష్ ను సమాచార హక్కు చట్టం ద్వారా ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ వివరాలు కోరారు. నిర్ణీత వ్యవధిలో సమాచారం ఇవ్వకపోవడంతో తిరిగి సెక్షన్ 19(1) ప్రకారం అప్పీలు చేసుకోగా అక్కడి నుండి కూడా సరైన సమాచారం రాకపోగా దాదాపుగా నాలుగు నెలల తరువాత అరకొర సమాచారం సమాచారం ఇవ్వడంతో, ఇచ్చిన సమాచారం పైన జిల్లా పంచాయతి అధికారి ,ఆదోని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు పైన చేపట్టిన పనుల పైన విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదోని డివిజనల్ డీఎల్పిఓ నూర్జహాన్ ను ఆదేశించడంతో, రచ్చుమర్రి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదోని డి ఎల్ పిఓ నూర్జహాన్ విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ అడ్వైసర్ విజయ్ కుమార్ అడిగిన సమాచారానికి పంచాయతి కార్యదర్శి మహేష్ ఇచ్చిన సమాచారానికి ప్రతి ఒక్క పాయింట్ ను క్షుణ్ణంగా పరిశీలించి ,కొంతవరకు సమాచారం సరిగ్గా ఇవ్వలేదని విలేఖరులతో తెలిపారు. ఈ నెల ఆఖరిలోగా పూర్తి సమాచారం డిజిటల్ రూపంలో ఇవ్వాలని ఆమె కార్యదర్శిని ఆదేశించారు. దరఖాస్తుదారుడు విజయ్ కుమార్ 2019 నుండి2024 నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై ప్రతిపనిను ఫీల్డ్ విజిట్ చేయాలని కోరగా అది తమ పరిధిలోకి రాదని మీరు పంచాయతీరాజ్ శాఖకు పూర్తి సమాచారంతో అర్జీ పెట్టుకుంటే వారు గ్రామంలో జరిగిన పనులపై తనిఖీలు చేస్తారని తెలిపారు.సరైన సమాచారం ఇవ్వని పంచాయతీ కార్యదర్శి మహేష్ పై డి ఎల్ పిఓ మందలించారని వారు తెలిపారు. సమాచార హక్కు చట్టం పై అవగాహన లేకుండా ఈ విధంగా ప్రవర్తిస్తే జిల్లా అధికారులకు చర్యలు తీసుకోవాలని నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఈ ఓ ఆర్ డి ప్రభావతి, కర్నూలు జిల్లా ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు జె .పి.ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన,కార్యవర్గ సభ్యులు ఆరెకంటి జంబన్న, ఎమ్మిగనూరు అధ్యక్షులు ఆవుల తిప్పన్న, సి బెళగల్ మండల అధ్యక్షులు బుడ్డన్న, గోనగండ్ల మండలం ఇశ్రాయేలు,శిఖామణి, కోసిగి హుసేని, యాగంటి ఈరన్న, తలారి హనుమంతు, చిదానంద,మజ్జిగ భీమా, మజ్జిగ నాగప్ప,రోగప్ప, నాగేష్ మండల జనసేన అధ్యక్షులు యోసేపు, పోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు





# నివాసాల కోసం చెట్లు నరికిన స్థానికేతర్లు

**-స్థానికులు. స్థానికేతరుల మధ్య ఘర్షణ వాతావరణం**

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐఐ కేశవ**

**-ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేవరు ఏలాంటి నిర్మాణాలు చేయకూడదు.**

**కొత్తపల్లి నవంబర్ 22,పల్లె వెలుగు న్యూస్** మండలంలోని ఎర్రమఠం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత సిద్దేశ్వరం సమీపంలో కొన్నేళ్లుగా నీటిముంపు భూముల కోసం స్థానికులు, స్థానికేతరులకు మధ్య భూ వివవాదం జరుగుతుంది. ఈ సమస్యపై కోర్టులో కేసు కొనసాగుతునే ఉంది. అయితే శుక్రవారం కొంత మంది స్థానికేతరులు పాతసిద్దేశ్వరం గ్రామ సమీపంలో నివాసం ఏర్పరచుకోవాలని చెట్లను నరుకుతున్నారు. దాన్ని గమనించిన కొంతమంది స్థానికులు స్థానికేతరులతో చెట్లు నరకొద్దని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది.. అక్కడున్న కొంతమంది స్థానికులు తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐఐ ఎం. కేశవలకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకొని చెట్లునరుకుతున్న వారిని అడ్డుకొని చెట్లు కొట్టకుండా నిలువరించి ఇరువర్గాలను ఘర్షణపడకుండా చెల్లా చెదురు చేశారు. ఇరువర్గాలతో మాట్లాడి సమస్యకు కారణాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాతసిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాల గూడెం గ్రామాల మధ్య ఉన్న నీటిముంపు భూముల సమస్య ఇరిగేషన్ వారి పరిధిలో ఉన్నదని, కోర్టులో కూడా కేసు కొనసాగుతుందన్నారు. ఈ భూములన్ని ప్రభుత్వం ఆదీనంలో ఉన్నాయన్నారు. ఈ భూములపై సుమారు 8 ఏళ్లనుంచి 145 సెక్షన్ అమలులో ఉందన్నారు. అందువల్ల ఎవ్వరూ ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొనేందుకుగాని, భూములు సాగుచేసుకొనేందుకు గాని, చెట్లు నరకడం వంటివి చేయకూడదని హెచ్చరించారు.స్థానికులు, స్థానికేతరులు ఎవ్వరుకూడా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడకూడదని, అలా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఎటువంటి అల్లర్లు. ఘర్షణలకు తావుఉండకూదని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి భూములపై స్పష్టమైన ఆదేశాలు వెలువడేంత వరకు ఓపిక ఉంచి ఎటువంటి పనులు చేయకూడదని చెప్పారు. వీరివెంట డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, వీఆర్వో మౌలాలి, పోలీసు సిబ్బంది ఉన్నారు.





## ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఆల్.హాజీ. హజ్ మహబూబ్ సాహెబ్.



**నందికొట్కూరు నవంబర్ 22,పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఆటల పోటీల గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత, రబ్బాని గ్రూప్ సంస్థల అధినేత ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఆల్ హజ్ హాజీ మహబూబ్ సాహెబ్ హాజరయ్యారు.అనంతరం ముఖ్య అతిథులు మహబూబ్ సాహెబ్ స్కూల్ గేమ్స్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు టీ షర్ట్ లను, మెమొంటోలను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించిన మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులు ఉన్నతంగా రాణించాలని , ప్రస్తుతం పదో తరగతి చదివే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి 1016/-రూపాయలు పదాలు అందజేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా భవిష్యత్తులో నిర్వహించే ఆట పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారునికి 1000 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం




క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు దుస్తులను మరియు మెమెంటో లను విరాళంగా అందజేసిన తాటిపాడు ఆల్ హాజీ హజ్ మహబూబ్ సాహెబ్ ను క్రీడల నిర్వహకులు పాఠశాల సిబ్బంది శాలువతో పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ పీతంబారెడ్డి , టీచర్స్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యోగ దై నందిన జీవితంలో భాగం కావాలి,




**ఆత్మకూరు నవంబర్22పల్లె వెలుగు న్యూస్** నేటి ఆధునిక సమాజంలో అవగాహన లోపం నిరక్ష రస్యత కారణంగా ఆడపిల్లలకు బాల్య వివరాలు చేస్తున్నారని వాటిని అరికట్టేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిషోర వికాసం..వాత్సల్య మిషన్, కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ ఆచారి అన్నారు, నంద్యాల జిల్లా కేంద్రంలో కిషోర వికాసం వాత్సల్య మిషన్, కార్యక్రమానికి ఐసిడిఎస్ విద్యా వైద్య ఆరోగ్యశాఖ వారు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా ఆత్మకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆధ్యాపకులు సుజాత నాగలక్ష్మిలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘురామా ఆచారి మాట్లాడుతూ కిశోర వికాసం

వాత్సల్య మిషన్, సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు సుజాత నాగలక్ష్మి కార్యక్రమం పై కళాశాలలో విద్యార్థులకు వివరించారన్నారు, బాలికలకు పౌష్టికాహారం శారీరక మానసిక ఆరోగ్యం గురించి బాలికలకు వివరించారు, బాలికలు తప్పనిసరి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ బలమైన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారన్నారు, మానసిక దుడతని అందించే యోగాను ప్రతి విద్యార్థినిదై నందినజీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు, కిషోర బాలికలు శరీరంలో జరిగే మార్పుల గురించి వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారన్నారు, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన నిరీక్ష రస్యత సంప్రదాయం కట్టుబాట్లు కారణంగా అతి చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేస్తూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్నారని దీనివల్ల బాలికలు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా బలహీనంగా తయారై అనారోగ్యాలు పాలు కావాల్సి వస్తుందన్నారు,బాల్యవివాహాలను అరికట్టి బాలికలు అభ్యున్నత కృషి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిషోర వికాసంవాత్సల్య మిషన్, కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ కార్యక్రమంలో పై పట్టణ గ్రామీణ ప్రాంతంలో అవగాహన కల్పించి బాలవిహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు బ్రహ్మం సుబ్బరాయుడు,సలీం,షాషాలి,రేష్మ,బాలికలు తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే అఖిల ప్రియ ను విమర్శించే స్థాయి మీకు లేదు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 22, పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అసెంబ్లీ సమావేశం లో ప్రజా సమస్యలపై మాట్లాడిన తీయిరును విమర్శించే స్థాయి కిషోర్ రెడ్డికి లేదని టిడిపి నాయకులు సింగం భరత్ రెడ్డి, కౌన్సిలర్ హుసేన్ బాషా, సిద్ది సత్యం, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, పత్తి పాపిరెడ్డి లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నివాసం లోని టిడిపి కార్యాలయం లో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వున్నా ప్రజల, ఉద్యోగుల సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే పై బురదజల్లే మాటలు మాట్లాడడం సరికాదాన్నారు. అసెంబ్లీ నియమాలు నీకు ఎలా తెలుస్తాయి నువ్వు వార్డు మెంబర్ కాదు, సర్పంచ్ కాదు, మీరొక సామాన్య ఓటర్ అంతే, అలాంటి మీరు ఎమ్మెల్యే అఖిల ప్రియ ను విమర్శించేంత అర్హత ఉందా అని ఆలోచించుకోవాలని తెలిపారు. మీ పబ్లిసిటీ పిచ్చి కోసం ఎమ్మెల్యే పైన ఏదైనా మాట్లాడితే ఫోకస్ అవుతాను అనుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆళ్లగడ్డ తాలూకాలో నష్టపోయిన రైతులు అందరి గురించి సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తున్నారని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేవిధంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజా సమస్యల పై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీది కాదని తెలుసుకోవాలని వారు తెలిపారు.

# గిరిజన ప్రజల్లో చైతన్యం రావాలి

**మహానంది నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్** గిరిజన ప్రజల్లో మార్పు,చైతన్యం రావాలని ఎన్ సీ సీ ఆఫీసర్ కమల్ ఖాన్ పేర్కొన్నారు.శుక్రవారం

మహానంది లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భగవాన్ అబ్రిస్సా ముండా జయంతి,జన చైతన్య గౌరవ్ దివస్-24 లో భాగంగా రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల ఎన్ సీ సీ విభాగం వారి ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలు బాగా చదువుకోవడం వలన వారిలో జీవితం ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు.ఎన్సిసి కాడట్స్ విద్య ఆవశ్యకత గురించి చార్టుల రూపంలో విద్యార్థులకు వివరించారు.అనంతరం మహానంది లోని గిరిజన గూడెంను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రగతి రెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రజలలో చైతన్యం,విద్యా వికాసం జరిగినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని,ఇది దేశానికి ఎంతో అవసరమన్నారు.గిరిజన విప్లవ నాయకుడు భగవాన్ బిర్సా ముండా త్యాగాలను కృషి మరువకూడదని,ప్రజలలో చైతన్యం తీసుకొని రావడానికి ఇలాంటి మహానుభావులు ఎంతో కృషి చేశారన్నారు.గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో డబ్బులు ఖర్చు పెడుతుందని,పిల్లలను బాగా చదివించడం వల్ల,విజ్ఞానం ఉపాధి,అభివృద్ధి,సౌకర్యవంతమైన జీవితం లభిస్తాయన్నారు.అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు,గిరిజన మహిళలకు పిల్లలకు శీతాల పానీయాలు,బిస్కెట్లు అందజేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ కు రేషన్ డీలర్లు 1,86,020 విరాళం

నందికొట్కూర్ నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్ విజయవాడ నగరంలో గత నెలలో అధిక వర్షపాతాల వల్ల జరిగిన వరదల వలన జరిగిన నష్టానికి సహాయార్థంగా నియోజవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన 180 డీలర్లు 1,86,023 సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళ మంద చేసినట్లు తాలూకా అధ్యక్షుడు చాంద్ భాషా గౌరవాధ్యక్షులు ఆయిల్ రవి తెలియజేశారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త డీలర్ల సంఘం ఆదేశాల మేరకు డీలర్ల నెల వారి కమిషన్ నుండి పదివేల శాతం విరాళంగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. అందులో భాగంగా నవంబర్ నెలకి వచ్చే కమిషన్ 10 శాతం తగ్గించి వారి అకౌంట్ కు జమ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ మండలాల డీలర్ల సంఘం నాయకులు కర్ణ, లక్ష్మీనారాయణ, తిరుపాలు, నాగభూషణం, సలాం, వలి, కిషోర్, ఉస్మాన్, న్యామతుల్లా, తదితరుల డీలర్లు పాల్గొన్నారు.

## నవంబర్ 30 న మాదిగల కార్తీక వనభోజనం



పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :22 డోన్ పట్టణములో ఉడుములపాడు గ్రామము దగ్గర ఉన్న దత్తత్రేయ స్వామి టెంపుల్ దగ్గర మాదిగల వనభోజనాలు కార్యక్రమం జయప్రదం చేయాలనీ ఈ రోజు అన్ని మాదిగ సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు కలసి గురువారం చింతలపేట, కొచ్చేరువు, కమలాపురం, కన్నప్పకుంట, ధర్మారం గ్రామాల నందు మాదిగ ప్రజలను కలసి వన భోజనానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాములో శ్రీరాములు మాదిగ ,ఈశ్వరయ్య మాదిగ, యెర్రగుడి కిష్టన్న మాదిగ,ఉంగరాన్ని గుండ్ల రాముడు మాదిగ,గంధం శ్రీను మాదిగ,డాక్టర్ గార్లపాటి మద్దిలేటి మాదిగ,అవుల దొడ్డి సర్పంచ్ మద్దయ్య మాదిగ,కొత్తకోట విజయభాస్కర్ మాదిగ, రాముడు, ప్రభాకర్ ,అవులదొడ్డి శివన్న మాదిగ, హనుమాన్ మాదిగ చింతల పేట, వలసల,కొచ్చేరువు గ్రామ మాదిగ ప్రజలు ను కలసి వనభోజనాలు కు ఆహ్వానించడం జరిగింది.

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :22 స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నాడు స్థానిక ఇందిరానగర్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర గల మదీన క్లినిక్ నందు నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు శాంతిరామ్ హాస్పిటల్ వారిచే నిర్వహించే ఈ వైద్య శిబిరం ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ దినేష్ రెడ్డి పర్యవేక్షణలో జరుగుతుందని, ఈ క్యాంపు ద్వారా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి శుక్లం ఆపరేషన్ కి ఎంపికైన వారిని క్యాంపు మరుసటి రోజు ఆపరేషన్ కొరకు కర్నూలు శాంతిరామ్ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 7989474725 ఫోన్ నంబర్లో సంప్రదించాలని కోరారు.

## డీఎస్పీ ఉపేంద్ర బాబు అకస్మిక తనిఖీ



మంత్రాలయం,పల్లె వెలుగు న్యూస్ మంత్రాలయంలో డీఎస్పీ ఉపేంద్ర బాబు శుక్రవారం సాయంత్రం అకస్మిక తనిఖీ చేశారు.శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ముఖద్వారం దగ్గర, ట్రాఫిక్ సమస్యలను పరిశీలించారు . అనంతరం పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ నిబంధనలను, ఆస్తి, మిస్సింగ్ వంటి మొదలైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామాంజులు ఎస్సై పరమేష్ నాయక్ పాల్గొన్నారు.

## డంపు యార్డ్ నిర్వహణపై,అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి

### గులాబీ పూలతోటను పరిశీలించిన కలెక్టర్

మహానంది నవంబర్ 22 ,పల్లె వెలుగు న్యూస్ మహదేవపురం గ్రామంలో గల ఒక గులాబీ తోటను పరిశీలించేందుకు శుక్రవారం వచ్చిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణీయా గాజులపల్లి మెట్ట నుండి మహదేవపురం రోడ్డు పక్కన నెలకొన్నటువంటి అనధికార డంపు యార్డులను చూసి జిల్లా కలెక్టర్ అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే పారిశుధ్యం నిర్వహణ పనులు చేపట్టి డంపు యార్డులను తొలగించి ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పాలని ఆదేశించారు.శిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామంలో గులాబీ పూలతోట సాగును జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.పూల తోటను సాగుచేసిన రైతును పెట్టుబడి వివరాలు దిగుబడి క్రయ విక్రయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.మహదేవపురం రహదారిపై అపరిశుభ్రత చేస్తున్న గాజులపల్లె గ్రామస్తులకు గాజులపల్లె గ్రామ పంచాయతీ అధికారులు రహదారి వెంట అపరిశుభ్రత చేయకుండా వ్యర్థపదార్థాలను వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యు.నాగరాజు,ఉద్యాన వన శాఖాధికారి శ్రీధర్ విహెచ్ఏ విశ్వద,గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య,కార్యదర్శి బట్టు కుమార్,మహేష్ యాదవ్,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మహానంది ఆలయ వేదపండితుడుపై దాత దాడి వాస్తవం

### మహానందిలో ఈనెల 29న లక్ష బిల్వార్చ,30 తేదీన లక్ష కుంకుమార్చన పూజలు



మహానంది నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ మహానంది క్షేత్రంలో ఈనెల 29న లక్ష బిల్వార్చ,30 తేదీన లక్ష కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎన్.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు.మహానంది దేవస్థానంలోని పరిపాలన భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించడం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కార్తీక మాసం ముగింపు సందర్భంగా లక్ష బిల్వార్చన,కుంకుమార్చన కార్యక్రమాన్ని దాత రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చివరి కార్తిక సోమవారం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వృద్ధులు మరియు వికలాంగులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అలాగే భక్తుల కోసం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన వితరణకు నిత్యం కూరగాయలను అందించేందుకు బుక్కాపురం,నంద్యాల,అనంతపురం,హైదరాబాదుకు చెందిన భక్తులు ముందుకు వచ్చారని తెలిపారు.శుక్రవారం వారు కూరగాయలను అందజేశారన్నారు.గతంలో అందజేస్తున్న దాత కొన్ని కారణాల వల్ల కూరగాయలు అందజేయక పోవడంతో కొత్త దాతలు ముందుకు వచ్చినట్లు తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా గత శుక్రవారం కూరగాయల దాత నంద్యాలకు చెందిన కూరగాయల ప్రసాద్ ఆలయానికి దర్శనానికి వచ్చి అతనికి తగిన గౌరవం ఇవ్వలేదనే నెపంతో,వేదపండితులు హనుమంతరాయ శర్మను దుర్భశలాడి,తోసేసినట్లు విషయం వాస్తవమేనని అన్నారు.వేదపండితులను దుర్భాషలాడటంతో పాటు తోషివేసినట్లు వేదపండితులు తమదృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.దాతను ఎప్పటికి గౌరవిస్తామని,ఆలయం అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వై.మధు,వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ,హనుమంతరాయ శర్మ,ఆంజనేయ శర్మ,ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ,ఉప ప్రధానార్చకులు జనార్దన్ శర్మ,కొమ్మది శంకరయ్య,అర్చకులు శేషయ్య శర్మ,ప్రకాశం శర్మ ,రాజా రత్తయ్య బాబు,రాఘవ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## రవ్వలకొండపె 2025 క్యాలెండర్ ఆవిష్కరణ...



శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడియాడి కాలజ్ఞానం రచించిన బనగానపల్లె శివారులో రవ్వలకొండ క్షేత్రంలో కీ. శే కాటసాని శివారెడ్డి మనవడు వ్యవస్థాపకులు గుండ్లసింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులు ఎస్ టి నాగరాజు వర్మ, ఎస్వీ చైతన్య స్కూల్ వెంకటేశ్వర్లు, రాయల్ కూల్ డ్రింక్ సుబ్బారాయుడు, వెంకట్రామిరెడ్డి, సందీప్ ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్రం నకు చెందిన ముమ్మడివరం బాలయోగి భక్తమండలి భక్త మండలి వారు ప్రతి ఏడాది లాగే శ్రీ బ్రహ్మంగారి మీద భక్తి విశ్వాసాలతో సొంత ఖర్చుతో నూతన సంవత్సరం క్యాలెండర్లను ముద్రించి నిత్యాన్నదాన సత్రం కమిటివారికి అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ

దాతలు ఇచ్చిన బ్రహ్మంగారి ముఖచిత్రంతో ఉన్న నూతన క్యాలెండర్ లను క్షేత్రానికి వచ్చే భక్తులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలయోగి భక్తమండలి ఆర్ కృష్ణమూర్తి, జి సుబ్రహ్మణ్యం, వివేక్ అనంద్, బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లకు గొడవలకు దూరంగా ఉండాలి

కొత్తపల్లి: నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ గ్రామంలో ఉన్న ప్రజలు అల్లర్లకు గొడవలకు దూరంగా ఉండాలని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు శుక్రవారం కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామంలలో ఎస్ ఐ కేశవ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు నేరస్తులు దొంగల పట్ల జాగ్రత్త వహించాలన్నారు అదేవిధంగా ఆస్తి తగాదాలు , భూ తగాధాలు.గానీ ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ వచ్చి పరిష్కరించుకోవాలన్నారు అలాగే మహిళల పట్ల చిన్న పిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను నియంత్రించడానికి ప్రధాన కోడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు సైబర్ మోసాలపై, ఓటిపి, ఫ్రాడ్స్ పై జాగ్రత్తగా ఉండాలన్నారు వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వహించాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండడానికి హెల్మెట్ ధరించాలన్నారు చిన్నపిల్లలకు వయసు లేని వారికి వాహనాలను ఇవ్వకూడదన్నారు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు



## నాటుసారా స్వాదీనం.... కేసునమోదు

కొత్తపల్లి:నవంబర్ 22పల్లె వెలుగు న్యూస్ ఓ మహిళ నాటుసారా విక్రయిస్తుండగా స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలో ఎర్రమఠం గ్రామ పంచాయతీ పరిధిలోని మజారా గ్రామమైన కపిలేశ్వరంలో ఓ మహిళ నాటు సారా విక్రయిస్తుంది. గురువారం రాత్రి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ వీరాస్వామి, జగదీష్, సిబ్బందితో కలసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో మహిళవద్ద నుంచి 5 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకొని ఆమెను అదుపులోకి తీసుకొని కేస్తునమోదు చేసినట్లు వెల్లడించారు.

## బెల్లపు ఊట ధ్వంసం... 10 లీటర్ల నాటు సారా స్వాధీనం,



ఆత్మకూరు నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి తయారికి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసి సారా విక్రయిస్తున్న వ్యక్తి నుంచి నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్

సూపరెం డెంట్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలం పరిధిలోని నాగలూటి గూడెం అడవి ప్రాంతంలో నాటు సారా కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు, అటవీ ప్రాంతం చివర్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1400, లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, అలాగే నాగలూటి గూడెంలో నాటుసార విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 10,లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు, నాటు సారా తయారీ విక్రీయం రవాణా చట్టరీత్యా నేరమని జీవనోపాధికి సారాను కాకుండా సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎంచుకోవాలన్నారు, సారా కుటుంబం అంటే ఆ గ్రామంలో సమాజంలో చిన్నచూపు చూస్తారని మీతో పాటు మీ పిల్లలు కుటుంబ సభ్యులు విపక్షకు గురవుతారని అన్నారు, అలాగే సారా త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమైన సంఘటనలు ఉన్నాయన్నారు, ప్రతి గ్రామానికి సారాలేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారా పై ఎలాంటి సమాచారం తెలిసిన,9440902585, 9177299067, 8328307774, నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జగదీష్, వీరస్వామి, సిబ్బంది బాదుల్లా,కృష్ణుడు,సత్యనారాయణ,రాజు,తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు,

## ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోండి,...

### .తహశీల్దార్ రత్నరాధిక,

ఆత్మకూరు నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని నిర్వహించే ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రత్నరాధిక తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం శనివారం, ఆదివారం మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు, కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం.. 6 ఓటర్ జాబితాలు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫారం..7 ఓటర్ కార్డు సవరణ కోసం ఫారం..8, అర్జీలను సంబంధిత బిఎల్ఓ లు సమర్పించాలన్నారు, మండలంలోని బీఎల్ఓ లకు ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,

## ప్రారంభమైన ఉచిత బస్సు సదుపాయం



శ్రీశైలం నవంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ భక్తుల సౌకర్యార్థం దేవస్థానం (22.11.2024) సాయంత్రం ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించింది. వారాంతపు సెలవురోజులతో పాటు ఆయా పర్వదినాలలో అధిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది ఈ కారణంగా భక్తుల సౌకర్యార్థమై వారాంతపు రోజులలో అనగా శుక్రవారం సాయంత్రం గం. 5.00ల నుంచి సోమవారం మధ్యాహ్నం గం. 2.00ల వరకు గణేశసదన్ నుండి అన్నప్రసాద భవనం మీదుగా క్యూకాంప్లెక్సు వరకు భక్తులు ఈ ఉచిత బస్సును వినియోగించుకోవచ్చు. ఈ ఉచిత బస్సు ప్రారంభ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఐ/సి) పి. చంద్రశేఖరశర్మ, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

